

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అన్నమయ్య

మంగళవారం | 5 ఆగష్టు 2025

పేజీలు 8


# పిల్లోళ్లు భద్రమేనా..?



ఫిబ్రవరి 5న అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన విద్యార్థిని అఖిల (ఫైల్ ఫోటో)

- ◆ అనుమతులు లేని హాస్టళ్లలో పొంచి ఉన్న ఆపదలు
- ◆ ప్రతి ఏడాదీ అనుమానాస్పద మరణాలతో తల్లిదండ్రుల ఆందోళన
- ◆ హాస్టళ్ల పేరిట చెరువులో బహుళ అంతస్థుల భవనాలు
- ◆ ఏళ్ల తరబడి చోద్యం చూస్తున్న అధికారులు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**

బోయినపల్లిలో 20 నుంచి 30 వరకు స్టూడెంట్ హాస్టల్స్ ఎలాంటి అనుమతులు లేకుండా దర్జాగా నడుస్తున్నాయి. హైదరాబాదు- చెన్నై జాతీయ రహదారి పక్కన తాళ్లపాక చెరువు వద్ద, చెరువు లోనూ ఉన్న ఈ హాస్టళ్లు మురుగు నీటిని మొత్తం చెరువులోకి వది లేస్తూ పర్యావరణ కాలుష్యానికి కూడా కారణభూతమవుతున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఎక్కువ హాస్టళ్లు చెరువు పక్కనే ఉండటంతో వర్షాకాలం వేస్తే హాస్టళ్ల భవనాలు ఎక్కడ కృంగిపోతాయోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ఎలాంటి అనుమతులు లేని ఈ హాస్టళ్లలో ప్రతి ఏటా క్రమం తప్పకుండా ఒకరో ఇద్దరో విద్యార్థులు అనుమానాస్పదంగా చనిపోతున్నా అధికారులకు చీమ కుట్టినట్టు కూడా లేదు.

**హాస్టల్ నడపాలంటే ఉండాల్సిన సౌకర్యాలు**

విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, వసతులను దృష్టిలో మిగతా 2లో

రాజంపేట శివార్లలోని బోయినపల్లిలో పేరుగాంచిన పలు కాలేజీలు ఉండటంతో ఇక్కడ హాస్టళ్లు ఎడాపెడా పుట్టుకొస్తున్నాయి. బోయినపల్లి ఊరు పోనూ ఈ ప్రాంతం మొత్తం చెరువు, ప్రభుత్వ భూములే కావడంతో రిజిస్ట్రేషన్ భూములు చాలా చాలా తక్కువ. ఇక్కడ రిజిస్ట్రేషన్ భూమి ఉందంటే వంద కళ్లతో గమనించుకోవాలి. ఇలాంటి ప్రాంతంలో పదీ పదిహేనేళ్లుగా కడుతున్న ప్రతి కట్టడమూ అక్రమ మేననే ఆరోపణలు ఉన్నాయి. రెవెన్యూ, పంచాయతీ అధికారులకు ఇవన్నీ తెలుసుగానీ ఎందుకనో పట్టించుకోరు. అదేమని అడిగితే "మమ్మల్ని లెక్కలో వేసుకునేదెవడు" అని విచారం వెలిబుచ్చుతున్నారు. హాస్టలోళ్లు మాత్రం "లెక్కలిస్తే ఏమన్నా వద్దంటు న్నారా" అంటున్నారు. ఏదేమైనా ఇక్కడ చెప్పుకోదగ్గ విశేషం ఏమంటే తమ దగ్గర ఏ పేపరూ లేదని హాస్టల్ నిర్వాహకులు మీడియా ముందే తేల్చిచెప్పే స్తున్నారు. అనుమతులు ఉండాలికదా అని ప్రశ్నిస్తే దాడులు చేయడానికి కూడా వెనుకాడటం లేదు. ఇదేంటని ఆరా తీస్తే ప్రతి ఏడాదీ చోటుచేసుకుంటున్న అనుమానాస్పద మరణాలు హాస్టళ్ల యజమానులకు పోలీసులతో మంచి సంబంధాలు ఏర్పరచాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. ఏ ఒక్క విద్యార్థి అనుమానాస్పద మరణంలోనూ సరైన కారణం బయటకు రాకపోవడం ఈ ఆరోపణలకు బలం చేకూర్చుతోంది.

## జర్నలిస్టుల శ్రేయస్సే ఏపీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

-జర్నలిస్టులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించాలి,,,

-నాలుగవ స్తంభాన్ని కాపాడుకోవడం ప్రభుత్వ కర్తవ్యం,,,

-కలెక్టర్‌కి వనతిపత్రం అందజేసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్**

జర్నలిస్టుల శ్రేయస్సే లక్ష్యంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ పనిచేస్తుందని, నాలుగవ స్తంభం అని చెప్పుకునే జర్నలిస్టులను కాపాడుకోవడం, వారికి మిగతా 2లో




## ఒంటిమిట్టలో నేడు టిడిపి ప్రచారం షురూ

-ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి

-పెన్నా పేరూరు నుంచి ఎన్నికల ప్రచారం,,,



**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్** నేడు ఒంటిమిట్ట మండలం జడ్పీటీసీ ఉప ఎన్నిక సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభ్యర్థి తరపున కూటమి నాయకుల ప్రచారం షురూ కానుంది. మంగళవారం ఉదయం ఒంటిమిట్ట మండలం పెన్న పేరూరు గ్రామం నుండి ప్రచార పర్వం మొదలుకానుంది. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తో పాటు రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు పాల్గొంటారని, ఒంటిమిట్ట తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి తెలియజేశారు. టిడిపి గెలుపు కోసం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడంతోపాటు, కూటమి నాయకులు కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. ఈ ప్రచార కార్యక్రమానికి మండల పరిధిలోని కూటమి నేతలు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు తెలియజేశారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
5 ఆగష్టు 2025




## జర్నలిస్టుల శ్రేయస్సే ఏపీడబ్ల్యూజేఎఫ్ లక్ష్యం

**(మొదటి పేజీ తరువాయి)**న్యాయపరమైన హక్కులు కల్పించడం ప్రభుత్వం యొక్క కర్తవ్యం అని ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు తెలియజేశారు. సోమవారంరాయచోటి కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ కు వినతి పత్రం అందజేసిన ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు...

**ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు కొన్ని డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచారు.**

1. కొత్త అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి
2. అక్రిడేషన్ జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలి
3. మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలి 4. జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి
5. ఆంధ్రప్రదేశ్ మాస పత్రిక ప్రచురణ పునరుద్ధరణ చేయాలి..
6. సమాచార శాఖను బలోపేతం చేయాలి..
7. అక్రిడేషన్ కమిటీలో ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీ బీజేలకు ప్రాధాన్యత ఇవ్వాలి..
8. జర్నలిస్టులకు ఏసి బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి..
9. మీడియా అకాడమీ గవర్నరింగ్ కౌన్సిలింగ్ ఏర్పాటు చేయాలి..
10. రాష్ట్ర హోంశాఖ మంత్రి ఆధ్వర్యంలో హైపవర్ కమిటీలలో జిల్లా ఉన్నత పోలీసులు అధికారులు కమిటీలు వేయాలి..
11. జర్నలిస్టులకు అవార్డులు, ఉద్యోగ భద్రత ఉద్యోగ భద్రత, కార్మిక బీమా సదుపాయం, ఆరోగ్య భీమా వంటి సదుపాయాలు కల్పించాలనీ కోరారు.

## మహిళా సంఘాలతో పేదరిక నిర్మూలనే లక్ష్యం



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** మహిళా సంఘాలతో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని పిడి సత్యనారాయణ తెలిపారు. పేదరిక నిర్మూలన సంస్థ మరియు నేషనల్ ఎగ్ కోఆర్డినేషన్ కమిటీ సౌజన్యంతో గున్నికుంట గ్రామంలోని వినాయక స్వయం సహాయక సంఘం అందజేసిన ఎగ్‌కార్ట్‌ను సోమవారం పిడి సత్యనారాయణ ప్రారంభించారు.యాభై వేల రూపాయలు విలువ చేసే ఎగ్‌కార్ట్‌ను వినాయక ఎస్‌హెచ్ జి సభ్యురాలైన రాజేశ్వరికి ఉచితంగా అందజేశారు. నెలకు ఇరవై నుండి ఇరవై అయిదు వేల రూపాయల అదాయం పొందవచ్చు అన్నారు.ఈ కార్యక్రమం లో డీపీఎం ప్రసార రెడ్డి, వేణుమాధవ, రమేష్ గంగార్జున, శ్రీ లక్ష్మి,, ఏరియా కో ఆర్డినేటర్ శ్రీనివాసుల రెడ్డి, ఏపీఎం సంజీవ రాజు, సీసీ నాగరాజు రావు, ఇతర ప్రాజెక్టు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ ఘాతానికి గురైన పశ్చిమ బెంగాల్ యువకుడు మృతి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** విద్యుత్ ఘాతానికి గురై తీవ్రంగా గాయపడి తిరుపతిలో చికిత్స పొందుతున్న బెంగాల్ యువకుడు సోమవారం మృతి చెందాడు.నిమ్మనపల్లె పోలీసుల కథనం మేరకు వెస్ట్ బెంగాల్ కు చెందిన సునేరా మెహరాన్ (25),మరో యువకుడు కలిసి బుధవారం నిమ్మనపల్లి మండలం రెడ్డివారిపల్లె నుంచి బాలేవాండ్లపల్లె వరకు విద్యుత్ పోల్సుపై విద్యుత్ తీగలు లాగుతుండగా ఒక్కసారిగా కరెంటు సరఫరా రావడంతో సునేరా మెహరాన్ కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు.వెంటనే తోటి పనివాడు అతన్ని 108లో మదనపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.పరీక్షించిన వైద్యులు చికిత్స అందించి పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి రిఫర్ చేశారు.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.



## పిల్లోళ్లు భద్రమేనా?

**(మొదటి పేజీ తరువాయి)** ఉంచుకుని హాస్టళ్లకు ప్రభుత్వం పలు నిబంధనలు పెట్టింది. ఆ ప్రకారం ఎవరైనా హాస్టళ్లు నడపాలంటే పలువురు అధికారుల వద్ద అనుమతులు తీసుకోవాలి. విద్యార్థులు ఒకేచోట పెద్ద సంఖ్యలో ఉంటారు కాబట్టి అగ్నిప్రమాదం వంటి అత్యవసర పరిస్థితుల్లో సురక్షితంగా బయటపడటానికి అగ్నిమాపక పరికరాలు, వాటిని ఉపయోగించడానికి అనువైన ఏర్పాట్లు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. మూకుమ్మడిగా ఉండే విద్యార్థులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు పరిశుభ్రమైన వాతావరణం, శుభ్రమైన మరుగుదొడ్లు, మరియు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉంచాలి. విద్యార్థులు సౌకర్యవంతంగా, ఆరోగ్యంగా ఉంటూ చదువుపై దృష్టి పెట్టాలంటే విశాలమైన గదులు, సరైన బెడ్స్, గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా భవన నిర్మాణాలు ఉండాలి. విద్యార్థులకు ఆకస్మికంగా ఆరోగ్యం బాగోలేకపోతే వెంటనే వైద్య సహాయం అందించడానికి ప్రథమ చికిత్స కిట్లు ఉండాలి. సమీపంలోని ఆసుపత్రి వివరాలు అందుబాటులో ఉంచాలి. విద్యార్థుల నడవడికలు, భద్రతల దృష్ట్యా సీసీ కెమెరాలు పెట్టాలి. ముఖ్యంగా అమ్మాయిల హాస్టళ్లలో ఇది చాలా అవసరం. అనుమానాస్పద సంఘటనలను నివారించడానికి ఉపయోగపడుతుంది. విద్యార్థుల ఆరోగ్యాన్ని సంరక్షించడానికి వారికి మంచి పౌష్టికాహారం అందించాలి. కలుషిత ఆహారం వల్ల తీవ్రమైన ఆరోగ్య సమస్యలు తలెత్తవచ్చు కాబట్టి పరిశుభ్రమైన వంటగది ఉండాలి. నాణ్యమైన ఆహారం అందించాలి.

**తప్పనిసరి అనుమతులు**

భవనం ఉన్న భూమికి సంబంధించిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్స్ ఉండాలి. ఇదిభూమి చట్టబద్ధంగా ఎవరికి చెందిందో నిర్ధారించడానికి. అక్రమ భూముల వినియోగాన్ని నివారించడానికి ఉపయోగపడు తుంది. భవన నిర్మాణానికి స్థానిక పంచాయతీ లేదా మున్సిపాలిటీ నుండి అనుమతి తీసుకోవాలి. భవనం చట్టబద్ధంగా నిర్మించబడిందా లేదా, భవన నిబంధనలకు అనుగుణంగా ఉందా లేదా అని తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

అగ్నిమాపక శాఖ నుండి తప్పనిసరిగా అనుమతి పత్రం తీసుకోవాలి. అగ్నిమాపక నిబంధనలు పాటిస్తున్నారా లేదా అని ధృవీకరించడానికి పనికొస్తుంది. స్థానిక పోలీసుల నుండి నిరభ్యంతర పత్రం (ఎన్‌ఓసీ) తీసుకోవాలి. హాస్టల్ లోపల, చుట్టుపక్కల శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ఉండటానికి ఇది ఉపకరిస్తుంది.

ఆహార భద్రత మరియు ప్రమాణాల అథారిటీ ఆఫ్ ఇండియా నుండి లైసెన్స్ పొందాలి. ఆహార నాణ్యత, పరిశుభ్రతను ధృవీకరించడానికి ఇది పనికొస్తుంది. భవన నిర్మాణ ప్లానుకు పంచాయతీ లేదా మున్సిపల్ అధికారుల ఆమోదం తీసుకోవాలి. ఇది భవన నిర్మాణ ప్రణాళిక భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉందా లేదా అని నిర్ధారించడానికి పనికొస్తుంది.

**అనుమతులు లేకపోతే శిక్షలు**

అనుమతులు లేకుండా హాస్టల్ నడపడం చట్టరీత్యా నేరం. వివిధ చట్టాల ప్రకారం కఠినమైన శిక్షలు ఉంటాయి. చెరువు ప్రాంతం వంటి నిషేధిత స్థలాల్లో నిర్మాణాలు చేపడితే ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం - 1994లోని సెక్షన్ల కింద చర్యలు తీసుకుంటారు. నిబంధనల ఉల్లంఘనకు రూ.50,000 నుండి రూ.1 లక్ష వరకు జరిమానా లేదా ఒక సంవత్సరం వరకు జైలు శిక్ష విధించవచ్చు. అక్రమ నిర్మాణాలను కూల్చివేసే అధికారం కూడా ఉంటుంది.

ఫైర్ సేఫ్టీ నిబంధనలు పాటించకపోతే ఆంధ్రప్రదేశ్ అగ్నిమాపక సేవల చట్టం - 1999 కింద చర్యలు తీసుకుంటారు. ఈ చట్టంలోని సెక్షన్ 31 ప్రకారం, నిబంధనలను ఉల్లంఘించిన వారికి రూ.25,000 నుండి రూ.1 లక్ష వరకు జరిమానా లేదా మూడు సంవత్సరాల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

బిల్డింగ్ పన్నులు కట్టకపోవడం, అనుమతులు లేకుండా భవనాలు కట్టడం వంటి వాటికి ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం - 1994 మరియు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం - 1965 ప్రకారం జరిమానా విధించడం, లేదా భవనాన్ని కూల్చివేయడం లాంటి చర్యలు తీసుకునే అధికారం ఉంటుంది.

అంతేకాకుండా, హాస్టల్లో విద్యార్థుల భద్రతకు ముప్పు కలిగించే ఏ చర్యకైనా, ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ) సెక్షన్ల కింద కూడా కేసు నమోదు చేయవచ్చు. ఉదాహరణకు, నిర్లక్ష్యం కారణంగా విద్యార్థులు చనిపోతే ఐపీసీ సెక్షన్ 304ఏ (నిర్లక్ష్యం వల్ల మరణం) కింద రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష లేదా జరిమానా విధించవచ్చు.

**చర్యలు తీసుకోని అధికారులు కూడా దోషులే!**

ఈ అక్రమ హాస్టళ్ల గురించి అధికారులకు అన్నీ తెలిసినా, వారు చూసీచూడనట్టు వ్యవహరించడం తీవ్రమైన నేరం. ప్రభుత్వ అధికారులు తమ విధులను నిర్వర్తించనప్పుడు, వారిపై కూడా చర్యలు తీసుకోవచ్చు. అవినీతి నిరోధక చట్టంతోపాటు, ఐపీసీ సెక్షన్ల కింద కూడా వారిపై కేసు నమోదు చేసే అవకాశం ఉంది. అధికారులు తక్షణమే స్పందించి అక్రమ హాస్టళ్లను మూసివేయాలి. లేకపోతే భవిష్యత్తులో జరిగే అనర్థాలకు వారే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

**ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు**

బోయినపల్లిలోని అక్రమ హాస్టళ్ల సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలి. రెవెన్యూ, పంచాయతీ, మున్సిపల్ మరియు అగ్నిమాపక శాఖలతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి, బోయినపల్లిలోని అన్ని హాస్టళ్ల లైసెన్సులు, భవన అనుమతులు, మరియు భద్రతా సౌకర్యాలను తనిఖీ చేయాలి. చెరువు లేదా ప్రభుత్వ భూములపై నిర్మించిన హాస్టళ్లను గుర్తించి, వాటిని వెంటనే మూసివేయాలి లేదా కూల్చివేయాలి.

**చట్టపరమైన చర్యలు**

అనుమతులు లేకుండా హాస్టళ్లు నడిపేవారిపై ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం - 1994, అగ్నిమాపక సేవల చట్టం - 1999, మరియు ఇండియన్ పీనల్ కోడ్ సెక్షన్ 304ఏ వంటి చట్టాల కింద కేసులు నమోదు చేయాలి. చెరువులో మురుగునీరు విడుదల చేస్తున్న హాస్టళ్లపై పర్యావరణ చట్టాల (వాటర్ (ప్రివెన్షన్ అండ్ కంట్రోల్ ఆఫ్ పొల్యూషన్) యాక్ట్, 1974) కింద జరిమానాలు విధించాలి. హాస్టళ్లకు అగ్నిమాపక పరికరాలు, సీసీ కెమెరాలు, పరిశుభ్రమైన వంటగది, మరియు తాగునీటి సౌకర్యాలను తప్పనిసరి చేసే నిబంధనలను కఠినంగా అమలు చేయాలి. అనుమతుల కోసం దరఖాస్తు చేసే ప్రక్రియను సరళీకరించి, పారదర్శకంగా చేయాలి. తద్వారా హాస్టల్ నిర్వాహకులు చట్టబద్ధంగా నడపడానికి ప్రోత్సహించబడతారు.

**అధికారుల బాధ్యత**

నిర్లక్ష్యంగా వ్యవహరించే రెవెన్యూ, పంచాయతీ, లేదా పోలీసు అధికారులపై అవినీతి నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాలి. అధికారులకు హాస్టల్ తనిఖీలపై శిక్షణ ఇవ్వడం మరియు వారి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం అవసరం. విద్యార్థులకు, తల్లిదండ్రులకు చట్టబద్ధమైన హాస్టళ్ల గురించి అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలి. హాస్టళ్లలో భద్రతా ప్రమాణాల గురించి సమాచారాన్ని ప్రచురించి కళాశాలలు, స్థానిక సంస్థల ద్వారా పంచాలి.

## సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

-సహకార సంఘం అధ్యక్షుడు నల్లారి చంద్రకుమార్ రెడ్డి.

**కలికిరి మేజర్ న్యూస్:** వ్యవసాయ సహకార సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన సహకార సంఘం అధ్యక్షుడు నల్లారి చంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం కలికిరి సహకార బ్యాంకు చైర్మన్, మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ కష్ట కాలంలో ఉన్న రైతులకు సహకార సంఘం ద్వారా రుణాలు ఇచ్చి ఆదుకుంటామని, ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం డైరెక్టర్లుగా అల్లాబక్షు, సుబ్బయ్య లచే ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సహకార సంఘం ద్వారా ప్రజలందరికీ న్యాయం చేయాలని చంద్రకుమార్ రెడ్డికి ఈ పదవి ఇవ్వడం జరిగిందని, రైతుల అభివృద్ధి ధ్యేయంగా సహకార సంఘం పనిచేయాలని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారపక్షం కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేసినా కష్ట కాలంలో కూడా నాయకులు కార్యకర్తలు మాకు అండగా ఉన్నారని, వారికి ఎప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఎమ్మెల్యే పదవి ఉండడం ప్రజాసేవకే తప్ప భూ దందాలకు, ఇసుక దోపిడీకి, అక్రమ ఎర్రచందన రవాణాకు కాదని ప్రతిపక్షాలకు చురక అంటించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజా బలంతోనే అధికార పక్షాన్ని ఎదుర్కొన్నామని, నాణ్యత లేని మద్యం తయారు చేసి కోట్ల రూపాయలు ధనాన్ని ఆర్జించి, ప్రజల ఆరోగ్యాలతో ఆడుకుని ఎంతోమంది ప్రజల ఉసురుతీసారని, ఆ డబ్బుతో ఎన్నికల్లో నియోజకవర్గానికి 100 కోట్లు ఖర్చు చేశారని, వారి పాపం పండి ఓటు ద్వారా ప్రజలు వారికి బుద్ధి చెప్పారని విమర్శించారు. ప్రభుత్వం





అనుసరిస్తున్న ప్రజా సంక్షేమ కార్యకలాపాలను, సూపర్ సిక్స్ పథకాలను నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి అవగాహన కల్పించాలని, సంక్షేమ పథకాలు ఎవరికైనా అందకపోతే వారికి ఇప్పించే బాధ్యత నాయకులు కార్యకర్తలదే అని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఇంతియాజ్ అహ్మద్, మాజీ సర్పంచ్ లక్ష్మీకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు నిజాముద్దీన్, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలతి, వైస్ చైర్మన్ సనావుల్లా, ఎల్లమ్మ గుడి చైర్మన్ అశోక్ రెడ్డి, యోగేష్ రెడ్డి,, ఉపాధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాల మిగులు సిట్లకు దరఖాస్తులు ఆహ్వానం

**ములకలచెరువు,మేజర్ న్యూస్:** ములకలచెరువు మండలంలోని బురకాయలకోట బాలికల గురుకుల పాఠశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఖాళీగా ఉన్న సీట్లలో విద్యార్థులు అడ్మిషన్లు పొందవచ్చునని పాఠశాల ప్రిన్సిపల్ సుభాషిని తెలిపారు. 2025- 26 సంవత్సరానికిగాను పదవ తరగతిలో ఎస్సీ 1, ఎస్టీ 1, జూనియర్ ఇంటర్మీడియట్ లో ఎస్సీ 20, ఎస్టి 2, బీసీ సి కేటగిరీకి చెందిన వారికి 10, ఓసి 2. అదేవిధంగా సీనియర్ ఇంటర్మీడియట్ ఎస్సీ 8, ఎస్టి 3, బీసీ 2, బీసీ సీ 10, ఓసి 1, ఖాళీగా ఉన్నాయని, మొత్తం 60 సీట్లు ఖాళీగా ఉండగా, పాఠశాలలో చేరదలుచుకొన్న విద్యార్థులు నేరుగా పాఠశాలకు సర్టిఫికెట్లతో వచ్చి అడ్మిషన్లు పొందాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## గురుకుల పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** మండలంలోని దేవపట్ల వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో స్పాట్ అడ్మిషన్ల కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇంచార్జ్ ప్రిన్సిపల్ మధుమతి ఓ ప్రకటనలో తెలిపారు. దేవ పట్ల బాలికల గురుకుల పాఠశాల కళాశాలలో 5, 6, 7 ,8, 9 ఇంటర్ మొదటి సంవత్సరం బైపీసీ, ఎంపీసీ విభాగంలో సీట్లు ఖాళీ ఉన్నట్లు తెలిపారు. ఐదవ తరగతిలో 62 సీట్లు, ఆరవ తరగతిలో 44 , ఏడవ తరగతిలో 37, ఎనిమిదవ తరగతిలో 10, 9వ తరగతిలో 8, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 25 , బైపీసీలో తొమ్మిది సీట్లు ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ధ్రువీకరణ పత్రాలు తీసుకొచ్చి స్పాట్ లో అడ్మిషన్లు పొందవచ్చని సూచించారు. ఏవైనా వివరాల కొరకు 9704550127 ఫోన్ నెంబర్ను సంప్రదించగలరన్నారు.

## అన్నదాతను ఆదుకోవాలి

**-అన్నమయ్య జిల్లా ఎస్పీకి వినతి పత్రం ఇచ్చిన బాలకృష్ణారెడ్డి**



**రాయచోటి టౌన్ మేజర్ న్యూస్:** అతివృష్టి లేదా అనావృష్టితో సతమతమవుతున్న అన్నదాతకు కేబుల్ వైర్ల చోరీ ముఠాతో కంటిమీద కునుకు లేకుండా పోతుంది అసలే చాలీచాలని నేలతో ఇబ్బందులు పడుతున్న అన్నదాతకు కేబుల్ వైర్లు చోరీ చేయడంతో రైతన్నకు ఆర్థిక కష్టంతోపాటు ఒకటి రెండు రోజులు ఫలాలు మొత్తం ఎండిపోయే పరిస్థితులు నెలకొంటున్నాయి కావున జిల్లా పోలీస్ యంత్రాంగం కేబుల్ వైర్ల చోరీ ముఠాపై దృష్టి సాగించి అన్నదాతకు న్యాయం చేయాలని కౌలు రైతు సంఘం అన్నమయ్య జిల్లా కన్వీనర్ ఎండపల్లి బాలకృష్ణారెడ్డి అన్నమయ్య జిల్లా ఎస్పీకి సోమవారం వినతి పత్రం సమర్పించారు. అసలే కరువు ప్రాంతమైన అన్నమయ్య జిల్లా పరిధిలో రైతులు నీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారు వ్యవసాయ (బోరు మోటర్లు) పంపుసెట్లకు ఏర్పాటు చేసుకున్న విద్యుత్తు వైర్లను కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు కత్తిరించుకొని తీసుకువెళ్తున్నారు. ఇప్పటికే వర్షలు లేక , బోర్లలో నీరు అడుగంటడంతో ఉన్న కొద్దిపాటి నీటితో పంటలు సాగు చేసి నీటిని అందిస్తున్నారు. వరుస కరువుల కారణంగా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న రైతులకు విద్యుత్ మోటార్లకున్న వైర్లు కత్తిరించకు వెల్లడం, మరి కొంతమంది పెద్దస్మగ్లర్లు 400 అడుగుల నుంచి 500 అడుగుల లోతులో ఉన్న బోరు మోటర్ ను బయటకు తీసి కేబుల్ వైరు, మోటారుకు పుట్టిన కాపర్ వైర్ తొలగించుకుని దోచుకుపోతున్నారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న ఇలాంటి దొంగతనాల కారణంగా రైతులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. వేల రూపాయలు వ్యయం చేసి ఏర్పాటు చేసుకున్న కేబులు, కాపర్ వైర్లను దొంగలు పట్టుకెళుతుండడంతో వాటి స్థానంలో తిరిగి ఏర్పాటు చేసుకోవాలంటే తలకు మించిన భారంగా మారుతోంది. రాయచోటి రూరల్ మండల పరిధిలోని ఎండపల్లి పంచాయతీ బైరాగి గుడి దేవాలయం సంబంధించిన బోరు మోటార్ కేబుల్ వైరు తొలగించారు. ఇదే గ్రామంలోని పెద్ద కాలువపల్లి కు చెందిన రైతులు నరసింహారెడ్డి, గంగిరెడ్డి, రాజశేఖర్ రెడ్డిలకు చెందిన వ్యవసాయ కనెక్షన్ల వైర్లను కత్తిరించి లాక్కెల్లారు. రామాపురం మండల పరిధిలోని బండపల్లి పంచాయతీ రాజంపేట రెడ్డిగాపూర్, కోటకొండ రామ్మోహన్, చింతల ధర్మారెడ్డిలకు చెందిన వ్యవసాయ బోర్లను మోటార్లను బయటకు లాగి వైర్లను తీసుకెళ్లారు. ఇలా జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు దొంగలు కష్టాలలో ఉన్న రైతులను మరింత ఇబ్బందుల్లోకి నెడుతున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో కొట్టుమిట్టాడుతున్న రైతులకు దొంగల బెడద మరిన్ని ఆర్థిక కష్టాలను తెచ్చిపెడుతోంది. ఇదే సమయంలో సాగు చేసుకున్న పంటలకు సకాలంలో తగినంత నీటిని అందివ్వలేక పంటలను ఎండబెడుతున్నారు. దొంగల కారణంగా రెండు విధాలుగా నష్టపోతున్న రైతులను ఆదుకునే ప్రయత్నంలో పోలీసు వారు రైతులకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉంది. రైతుల వ్యవసాయ పంపుశట్లకి చెందిన వైర్లను కొనుగోలు చేస్తున్న వ్యాపారులకు కూడా కొద్దిగా భయం పెట్టాలని కోరుతున్నాము. రైతుల విన్నపం గా భావించి వ్యవసాయ బోరు బావుల వైర్లను దోచుకెళ్తున్న దొంగలనుంచి రక్షణ కల్పించాలనీ కోరుతున్నాము.





# జగన్ ప్రభుత్వ హయాంలో ఆలయాలకు మహర్దశ

**- దేవుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలి**

**-శ్రీరామదూత అభయహస్త ఆంజనేయ స్వామి,ధ్వజ, విఘ్నేశ్వర, వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి, నాగులు విగ్రహ,శిఖర ప్రతిష్ట మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీకాంత్ రెడ్డి**




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జగన్ ప్రభుత్వ హయాంలో ఆలయాలకు మహర్దశ కల్గిందని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రామాపురం మండలం సుద్దమల్ల గ్రామం ఓబుల్ రెడ్డిగారిపల్లెలో శ్రీరామదూత అభయహస్త ఆంజనేయ స్వామి,ధ్వజ, విఘ్నేశ్వర, వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామి, నాగులు విగ్రహ ,శిఖర ప్రతిష్ట మహెూత్సవ సందర్భంగా సోమవారం నిర్వహించిన పూజా కార్యక్రమాలలో శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.పూజా కార్యక్రమాలకు విచ్చేసిన శ్రీకాంత్ రెడ్డి కి స్థానిక ప్రజలు ఆత్మీయ స్వాగతం పలికి వారి చేత ప్రత్యేక పూజలు నిర్వహింప చేసి, తీర్థ ప్రసాదాలు అందించి దుస్సాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రాయచోటి నియోజక వర్గ వ్యాప్తంగా తిరుమల శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 76 ఆలయాలు మంజూరు చేయించడం జరిగిందని, నియోజక వర్గంలోని పలు పెద్ద ఆలయాలకు పెద్ద ఎత్తున సి జి ఎఫ్ నిధుల మంజూరుకు కృషి చేయడం జరిగిందన్నారు. ఆలయాల నిర్మాణాలతో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడు చుండడం సంతోషంగా ఉందన్నారు. దేవుడి దయతో వర్షాలు సంవృద్ధిగా కురిసి ప్రజలు, రైతులు సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి ఆకాంక్షించారు.శ్రీకాంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపి సత్కరించిన ఓబులరెడ్డిగారిపల్లె వాసులు సుద్దమల్ల గ్రామంలోని ఓబుల్ రెడ్డిగారిపల్లెలో రామదూత అభయహస్త ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి రూ 22 లక్షల నిధులను మంజూరు చేయించడంతోపాటు ఆలయ నిర్మాణంలో మీవంతు కృషి ,సహకారం అభినంద నీయమంటూ మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డికి గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపి దుస్సాలువలుతో ఘనంగా సత్కరించారు.

# రోడ్డు ప్రమాదంలో మాజీ సర్పంచ్ హుమయున్‌తో పాటు సోదరుడు మృతి, కుమారుడికి తీవ్రగాయాలు



**పీలేరు మేజర్ న్యూస్:** పీలేరు పంచాయతీ మాజీ సర్పంచ్ ఏ యస్ హుమయున్, తమ్ముడు షాజహాన్ సోమవారం తెల్లవారుజామున తిరుత్తణి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందారు. అతని కుమారుడు వార్డు మెంబర్ ఏఎస్ హబిబ్ భాష తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. హుమయున్ గత ఆరు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు స్థానిక ప్రైవేటు వైద్యశాలలో వైద్యచికిత్స చేయించుకున్నారు. ఆరోగ్యం కుదుట పడకపోవడంతో చెన్నైలోని ప్రైవేట్ వైద్యశాలలో వైద్యం చేయించుకుంటూ ఉన్నారు. కొంతవరకు వ్యాధి నయమైంది. మళ్లీ చికిత్స చేయించుకొనుటకు సోమవారం తెల్లవారుజామున పీలేరు నుండి చెన్నైకి పోవుటకు ముగ్గురు తమ సొంత వాహనంలో బయలుదేరారు. తిరుత్తణి సమీపంలో ఇసుక లోడుతో ఆగి ఉన్న టిప్పర్ ను ఢీకొనడంతో అన్న, తమ్ముడు అక్కడికక్కడే మృతి చెందారు. వాహనాన్ని నడుపుతున్న హబిబ్ బాషా కు తీవ్ర గాయాలు అయ్యాయి. ఇతన్ని తిరువల్లూరు వైద్యశాలలో ఐసీయూలో చేర్పించారు. ఇది ఇలా ఉండగా హుమయున్ రెండుసార్లు పీలేరు పంచాయతీ సర్పంచ్ గా ఉన్నారు. ఇతని 10 సంవత్సరాల పాలనలో అప్పటి శాసనసభ్యుడు గా ఉన్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రస్తుత శాసనసభ్యుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో పంచాయతీ పరిధిలోని అన్ని వీధులలో సిమెంట్ రోడ్లు వేయించారు. మురికి నీటి కాలువలు వీధి దీపాలు త్రాగునీటి సరఫరా చేశారు. హుమాయున్ కు ఇతర వ్యాపార లావాదేవీలు లేనందున పంచాయతీ కార్యాలయానికి ప్రతి దినం వచ్చి సాయంత్రం వరకు ఉండి పోయేవారు. పనుల నిమిత్తం సర్పంచ్ దగ్గరికి వచ్చినప్పుడు వారిని ఆప్యాయంగా పలకరిస్తూ సమస్యలను తెలుసుకుని పంచాయతీ సిబ్బందిని పిలిపించి వారికి పనులు చేసి పంపేవారు. కార్యదర్శి, శానిటరీ ఇన్స్పెక్టర్ తో కలిసి వీధులలో





తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకునేవారు. మొదట సర్పంచ్ గా ఉన్నప్పుడు రాష్ట్ర పంచాయతీ సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. ఇతని తండ్రి షూకూర్ సాహెబ్ 2 పర్యాయలుగా సర్పంచ్ గా ఉన్నారు. హుమయున్ తమ్ముడు షాజహాన్ మృతికి , సహకార సంఘ అధ్యక్ష ప్రమాణ స్వీకారం సమయంలో శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సంతాపం తెలుపుతూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు వారి ఆత్మకు శాంతి చేకూరాలని, వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే మాజీ శాసనసభ్యుడు చింతల రామచంద్రారెడ్డి , జడ్పిటిసి రత్నశేఖర్ రెడ్డి, ఎంపీపీ కంభం సతీష్ రెడ్డి పట్టణ నాయకులు షేక్ షఫీ సాహెబ్, భాకరాపేట మసీదు ముత్తు వల్లి షాజహాన్, పీలేరు మండల రేషన్ షాపు డీలర్ల సంఘం కార్యదర్శి పసుపులేటి వెంకటరమణ, సీనియర్ జర్నలిస్ట్ జీక్రియా , పట్టణంలోని మసీదుల ముతవల్లీలు వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం
5 ఆగస్టు 2025

# క్రమశిక్షణ, సేవా భావానికి ప్రతీక స్కౌట్

ప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్ తప్పనిసరి - స్కౌట్ శిక్షణతో బంగారు భవిష్యత్తు - నూతన యూనిట్ లీడర్లకు ధ్రువపత్రాల అందజేత



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** విద్యార్థులలో చిన్ననాటి నుండే క్రమశిక్షణతో పాటు దేశభక్తి, సామాజిక సేవా భావాలను పెంపొందించడానికి బాలభటుల ఉద్యమం( స్కౌట్స్ అండ్ గైడ్స్) తోడ్పడుతుందని జిల్లా సెక్రెటరీ మడితాటి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం ఉదయం జిల్లాలో నూతనంగా ప్రారంభించిన యూనిట్ లీడర్లకు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. బాల బాలికలకు వేరువేరుగా యూనిట్లను ఏర్పాటు చేయాలన్నారు. స్కౌట్ లో చేరడం ద్వారా విద్యార్థి దశ నుండే తల్లిదండ్రులతో, గురువులతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ సమాజం పట్ల బాధ్యతగా వ్యవహరించడానికి అవకాశం ఉంటుందన్నారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ట్రైనింగ్ పొందిన విద్యార్థులకు శారీరిక దారుఢ్యం ఏర్పడుతుందన్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ద్వారా ప్రపంచ స్థాయి పౌరులుగా ఎదిగేందుకు ఇది ఎంతగానో దోహదపడు తుందన్నారు. స్కౌట్ నందు శిక్షణ పొందిన విద్యార్థులకు విద్యా ఉద్యోగ అవకాశాలలో రిజర్వేషన్ సౌకర్యం కలదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ లక్ష్మీకర్, కబ్ మాస్టర్ గురునాథరెడ్డి, స్కౌట్ మాస్టర్లు నితిన్ రెడ్డి, రఫిక్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిసిన న్యాయవాదులు



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి లోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నాడు మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డిని పలువురు న్యాయవాదులు మర్యాదపూర్వకంగా కలిశారు. వైఎస్సార్ సిపి లీగల్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో న్యాయవాదులు ప్రస్తుత కూటమి ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులపై పెడుతున్న అక్రమ కేసులు, రాజకీయ కక్ష సాధింపు చర్యలపై చర్చించారు. ఇందుకు స్పందించిన శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్యాన్ని కాపాడడం న్యాయవాదుల బాధ్యత అని, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలపై జరుగుతున్న దాడులను చట్టపరంగా ఎదుర్కొనాల్సిన అవసరం ఉందన్నారు. అంతేగాక చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్న ప్రభుత్వ చర్యలను నిలదీయడానికి న్యాయవాదులు ఐక్యంగా ముందుకు రావాలని సూచించారు. న్యాయవాదులు తమ పూర్తి సహకారాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి లీగల్ సెల్ జిల్లా మాజీ అధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, నియోజకవర్గ లీగల్ సెల్ అధ్యక్షుడు రమేష్ రెడ్డి, న్యాయ వాదులు హిదయాతుల్లా, రాజశేఖర్ రెడ్డి,రామ్ కుమార్, వెంకటేశ్వర్లు, పవనీష్ రెడ్డి,రవీంద్ర పాల్గొన్నారు

# ఉపాధ్యాయ క్రీడా పోటీలలో విజయం సాధించిన పీలేరు జట్టు



**పీలేరు మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూటిఎఫ్) ఆధ్వర్యంలో పీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఆదివారం జరిగినటువంటి క్రికెట్ పోటీలలో పీలేరు జట్టు విజయం సాధించి మొదటి బహుమతి గెలుచుకోవడం జరిగింది. రాజంపేట జట్టు ద్వితీయ బహుమతి గెలుపొందడం జరిగింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ జోహార్ గెలుచుకోవడం జరిగింది .అలాగే చదరంగం పోటీలలో మొదటి బహుమతి నాగేంద్ర రాజంపేట, ద్వితీయ బహుమతి సుబ్బరాయుడు కలకడ గెలుపొందడం జరిగింది .అనంతరం గెలుపొందిన వారికి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ మరియు జాబీర్ చేతుల మీదుగా ట్రోఫీలను అందజేయడం జరిగింది .అనంతరం వారు మాట్లాడుతూ ఇలాంటి క్రీడల్లో నిర్వహించడం వల్ల స్నేహ భావం, మానసిక ఉల్లాసం ఏర్పడుతుందని పేర్కొన్నారు ప్రతి సంవత్సరం కూడా క్రమం తప్పకుండా ఉపాధ్యాయ క్రీడా పోటీలు ఒక్కొక్కసారి ఒక్కొక్క ప్రాంతంలో నిర్వహిస్తామని చెప్పడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సుధాకర్ నాయుడు ,ట్రెజరర్ బి .చంద్రశేఖర్ జిల్లా కార్యదర్శిలు అక్రమ భాష ,రమణమూర్తి ,జిల్లా క్రీడా విభాగపు కన్వీనర్ సుధాకర్ వ్యాయామ సీనియర్ ఉపాధ్యాయులు నరసరాజు వివిధ మండలాల నాయకులు పీరయ్య, వెంకటరమణ, విజయ్ కుమార్, రాజు , ఆదర్శ పాఠశాలల రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్ ,వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వడ్డీ రాజుల ఓబన్న విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ

భూమి పూజ చేసిన ముక్కా వరలక్ష్మి



**చిట్వేలి, మేజర్‌న్యూస్** వడ్డీ రాజుల ఓబన్న విగ్రహానికి భూమి పూజ కార్యక్రమంలో వడ్డె కులస్తుల ఆహ్వానం మేరకు చిట్వేలి మండల పరిధిలోని కేకే వడ్డేపల్లి ,మూల రోడ్డు వద్ద విగ్రహం ఏర్పాటు కోసం భూమి పూజ కార్యక్రమానికి గ్రామస్తులు కంకణం కట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రైల్వే కోడూర్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ మొక్క రూపానంద రెడ్డి, ఆయన సతీమణి వరలక్ష్మి, ముఖ్య అతిథిగా పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విగ్రహ స్థాపన ద్వారా వడ్డీ రాజుల ఓబన్న సేవలను ప్రజలకోసంచేసినకృషినిమరించుకుంటూఆయన స్మృతిని చిరస్థాయిగా నిలిచే ప్రయత్నం ఇది ఒక మంచి ప్రారంభంగా పరిగణించవచ్చని ఆమె వెల్లడించారు. ఈ గ్రామ ప్రజలు విగ్రహ ఏర్పాటుకు పిలవడం మాకు ఎంతో సంతోషాన్ని కలిగించిందని ప్రజల కోసం ప్రజల పక్షాన నిలబడి వారి సంక్షేమం కొరకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కేకే వడ్డేపల్లి గ్రామ ప్రజలు ప్రత్యేకంగా మొక్క వరలక్ష్మిని ఘన స్వాగతం పలుకుతూ ఈ సందర్భంగా ఆమెకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజు కుంట సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు గుత్తి నరసింహ, వల్లపు సుబ్బరాయుడు, బత్తల హరి కృష్ణ, ఆవులకుంట వెంకటేష్, పసుపులేటి వెంకటరమణ, చల్ల ఆదినారాయణ, చల్ల జయకర్, బత్తల విజయ్ కుమార్, మల్లీ బోయిన కృష్ణ, పులగంటి చిరంజీవి, మధు, వెంకటేష్, శ్రీను, ఆవులకుంట వెంకటేష్,కూటమి నాయకులు వడ్డెర సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన జయచంద్ర రెడ్డి



**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండలంలోని పెద్ద పాలెం సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కుటాగులవారిపల్లెకు చెందిన వెంకటేష్, తరుణ్,మనోజ్ మరియు బురకాయలకోట పెట్రోల్ బంకు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎర్ర మాసి పల్లెకు చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త శ్రీని వాసులు నాయుడు మృతి చెందిన విషయం తెలిసిందే. సోమవారం సాయం త్రం అంత్యక్రియలలో తంబళ్లపల్లె టీడీపీ ఇంచార్జ్ దాసరిపల్లి జయచంద్ర రెడ్డి కూటమి నాయకులతో కలసి కుటాగల వారిపల్లెకు వెళ్లి యువకుల పార్థివ దేహాలకు పుష్పాంజలి ఘటించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేసారు.నిన్నటి వరకూ మనతో వున్న ముగ్గురు యువకులు రోడ్డు ప్రమాదం రూపంలో మనకు అందనంత దూరమవడం అత్యంత బాధాకరమన్నారు.వారి అకాల మరణం తనను కలచివేసిందన్నారు.మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. కూటమి ప్రభుత్వం తరపున అండగా ఉంటాననిహామీఇచ్చిధైర్యాన్నింపారు. ఆయన వెంటవై.సురేష్,త్యాగరాజు,కేవీరమణ, శంకర్‌రెడ్డి, ఆంజనేయ రెడ్డి, జయ,మస్తాన్ రెడ్డి, తరుగు శివారెడ్డి, అశోక్ ఉన్నారు.

# గ్రామ రెవిన్యూ అధికారులు అందరూ సచివాలయాలలో ఉండాలి



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మండలంలో గ్రామ రెవిన్యూ అధికారులందరూ వారి వారి సచివాలయాలలోనే ఉంటూ రైతులకు విద్యార్థులకు కావలసిన వివరాలన్నీ ఇవ్వాలని తాసిల్దార్ శివకుమార్ తెలిపారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో విఆర్వోల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మీ పరిధిలో ఉన్న అధికారాన్ని ఉపయోగించుకొని సమస్య లన్నింటినీ అక్కడికక్కడే పరిష్కరించాలని రెవెన్యూ శాఖపై రైతులకు విద్యార్థులకు పెన్షనర్లకు రేషన్ కార్డుదారులకు ధ్రువీకరణ పత్రాలు కావలసిన వారికి మీపై నమ్మకంతో వస్తుంటారని వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని శివకుమార్ తెలిపారు. ఈ సమావేశంలో డిటి ఏం ప్రసాద్‌సీనియర్‌సహాయకులు వెంకటేశ్వరయ్య, వీఆర్వోలు ఎల్లప్ప, శ్రీనివాసరావు, సిద్దయ్య, సుధాకర్, రెడ్డి శేఖర్, హేమంత్ నాయక్, వెంకటరమణ, కవిత, కళ్యాణి, నారాయణ, శ్రీనివాసులు, ఇమ్రాన్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 18 నుండి మిట్స్ యూనివర్శిటీలో తరగతులు ప్రారంభం

- యూనివర్శిటీ ప్రతినిధి డాక్టర్ సి.యువరాజ్ వెల్లడి

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ డీమ్డ్ టు బి యూని వర్సిటీ నందు బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ఈనెల 18,2025 (సోమవారం) నుండి తరగతులు ప్రారంభమవుతాయని యూనివర్సిటీ ప్రతినిధి డాక్టర్ సి.యువరాజ్ పేర్కొంటూ సంతోషంగా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ కొత్తగా చేరిన విద్యార్థులందరూ పేర్కొన్న తేదీన క్యాంపస్‌లో రిపోర్ట్ చేయాలని సూచించారు.కొత్తబ్యాచ్‌ను స్వాగతించడానికి విద్యా విధానాలు క్యాంపస్ జీవితం, సంస్థాగత విలువలతో వారికి పరిచయం చేయడానికి ఒక ఓరియంటేషన్ కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందన్నారు.ఈ కార్యక్రమానికి విద్యార్థుల తల్లితండ్రులు కూడా పాల్గొనవచ్చుననన్నారు. మిట్స్ యూనివర్సిటీ మొదటి సంవత్సరం విద్యార్థులకు హృదయ పూర్వక స్వాగతం పలుకు తుందని వారి విద్యా నైపుణ్యం సమగ్ర అభివృద్ధి ప్రయాణంలో వారికి మార్గనిర్దేశం చేయడా నికి ఎదురుచూస్తోందనిఆయనవెల్లడిం చారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయడానికి మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.



# శ్రీసాయి కళాశాలలో బీ.టెక్ ఫ్రెషర్స్‌కి ఓరియంటేషన్ కార్యక్రమం



**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో( అటానమస్ ) సోమవారం నాడు మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ విద్యార్థుల కోసం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజంపేట స్పెషల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ డాక్టర్ పి. శంకర్ హాజరై విద్యార్థులను ఉద్దేశించి విలువైన సూచనలు అందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో పాటు అంకితభావంతో తరగతుల్లో విద్యనభ్యసిస్తూ, ప్రయోగశాలల్లో ఆపాఠ్యాంశాలనుఅన్వయించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కమ్యూనికేషన్ స్కిల్స్, స్మార్ట్ స్కిల్స్‌పై పట్టు సాధించడంతో పాటు, టెక్నాలజీని వినియోగించుకుంటూ అకడమిక్ ప్రాజెక్టుల రూపకల్పనలో నూతన ఆవిష్కరణల వైపు అడుగులు వేయాలని సూచించారు.కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత 24 సంవత్సరాల నుండి సాంకేతిక విద్యను అందిస్తున్న శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాల, నాక్ బి ప్లస్ గ్రేడ్,అటానమస్ హోదా రావడం గర్వకారణం అని, తద్వారా అత్యాధునిక సాంకేతిక విద్యా బోధనతో తల్లిదండ్రులు మరియు విద్యార్థుల కలల సాకారానికి కళాశాల యాజమాన్యం కృషి చేస్తుందని వివరించారు. "స్మార్ట్ హ్యాకతాన్ వంటి టెక్నికల్ ఈవెంట్ల ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని పరిశోధన ద్వారా నవ ఆవిష్కరణలకు నాంది పలకాలని తెలిపారు.కళాశాల పూర్వ విద్యార్థులు సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలతో పాటు అఖిల భారత సర్వీసుల్లో కూడా ఉన్నత స్థానాల్లో స్థిరపడిన విషయాన్ని పేర్కొంటూ, విద్యార్థులకు యూనివర్సిటీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఇప్పటికీ గోల్డ్ మెడల్స్, ప్రతిభా అవార్డులు లభిస్తున్నాయని చెప్పారు.ఇప్పటికే పారిశ్రామిక అవసరాలను దృష్టిలో ఉంచుకుని కోడింగ్, ప్రోగ్రామింగ్ విభాగాల్లో ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని, తరగతుల్లో బోధన మార్కుల కోసం కాకుండా పూర్తి విషయపరిజ్ఞానాన్ని అందించడమే లక్ష్యంగా ఉన్నామని చెప్పారు. శిక్షణ సంస్థలతో కలసి 100% ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఎంఓయూలు చేసుకున్నట్లు తెలియజేశారు.ప్రతి సంవత్సరం నిర్వహించే "అపేక్ష" టెక్నికల్ సింపోజియం ద్వారా విద్యార్థుల ప్రతిభను వెలికితీయడం జరుగుతుం దని, రెండో సంవత్సరం నుంచే కమ్యూనికేషన్ స్కిల్స్, అర్థమెటిక్, రీజనింగ్ అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు ఉన్నాయని తెలియజేశారు. ఈ సందర్భంగా అకాడమిక్ అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపిక లనుబహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల లోని విద్యార్థులు తమ అకడమిక్ ప్రతిభను ప్రతిబింబించే సాంస్కృతిక ప్రదర్శనల చిత్ర మాలికను ప్రదర్శించారు. హాజరైన తల్లిదండ్రులు తమ సందేహాలనునివృత్తిచేసుకున్నారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో డైరెక్టర్ హీరా రాజ్పుత్ మాట్లాడుతూ సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ, క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అభ్యసించి, అనుకున్న లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా. వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డా. వి. వెంకటరమణ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. విశేషంగా విశ్లేషణాత్మకంగా సాగిన ఈ కార్యక్రమం, విద్యార్థుల భవిష్యత్తుకు దిశానిర్దేశంగా నిలిచిందని విశేషంగా ప్రశంసలందుకుంది.

# బాధితులకు సత్వర న్యాయం అందించండి

## పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ.వి.విద్యాసాగర్ నాయుడు



**రాయచోటి,రూరల్, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలనునిర్ణీతగడువులోపుసత్వరం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారంప్రజలనుంచి ఎస్పీఅర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై సత్వరం స్పందించి పరిష్కరించాలనిఅధికారులనుఆదేశించారు.జిల్లా కేంద్రానికి రాలేని వారు జిల్లాలోని పోలీసు స్టేషన్లు, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాలలో అర్జీలు సమర్పించవచ్చున్నారు.అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలుతెలుసుకునిసత్వరంన్యాయంచేస్తామన్నారు..లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురం వడ్డెపల్లి గ్రామం నుండి బత్తల సుబ్బమ్మ అనే వృద్ధురాలు తన సమస్యనుచెప్పుకునేందుకుఎస్పీ కార్యాలయానికి వచ్చారు.ఎస్పీఆమెవద్దకే వెళ్లి సమస్య విన్నారు.ఆమెఇచ్చినఫిర్యాదునుక్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో వృద్ధురాలి సమస్యను పరిష్కరించాలనిలక్కిరెడ్డిపల్లిఎస్ఐని ఆదేశించారు.

# సహకార సంఘ అభివృద్ధి రైతుల ప్రయోజనాలు వాటి లక్ష్యాలను సాధించడానికి కృషి చేయాలి



**పీలేరు మేజర్‌న్యూస్ :** సహకార సంఘం అభివృద్ధి, రైతుల ప్రయోజనాలు వాటి లక్ష్యాలను సాధించడానికి, నూతనంగా ఎన్నికైన చైర్మన్‌లు, డైరెక్టర్లు కృషి చేయాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.కలికిరి, కలకడ, పీలేరు మండలాల్లో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాలు, నల్లారి అభిమానులు ఘనంగా ర్యాలీలు నిర్వహించి, ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి కు గజ పూల మాలలతో సత్కరించి పూల బొకేలతో స్వాగతం పలికారు.అన్నమయ్య జిల్లా పీలేరు నియోజవర్గం నుండి కలికిరి కలకడ పీలేరు మూడు మండలాలకు సింగిల్ విండో సొసైటీఅధ్యక్షులు,డైరెక్టర్లనుఎన్నుకోవడం జరిగింది. కలికిరి నుండి నల్లారి చంద్ర కుమార్ రెడ్డి, డైరెక్టర్లుగాఅల్లా బకష్, సుబ్బయ్య పీలేరు అధ్యక్షులు యల్లెల రెడ్డెప్ప రెడ్డి, డైరెక్టర్‌లుగా గూడ రేవుపల్లి పుల్లయ్య, పీలేరు నుండి అమానుల్లా కలకడఅధ్యక్షులుమద్దిపట్లవెంకటరమణ నాయుడు, డైరెక్టర్‌లుగా నడిం చర్ల నుండి బి. గిరిజమ్మ, కోన నుండి ఎం. వెంకటరమణ ను ప్రకటిస్తూ, ఎమ్మెల్యే సమక్షంలో సంబంధిత అధికారులు ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా వ్యవసాయ రంగంలో అన్ని విధాల రైతులకు వ్యవసాయ ఉత్పాదకతను పెంచడానికి కావాల్సిన సబ్సిడీ యంత్రాలు, పరికరాలు, రుణాలు లాంటి ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పలు పథకాలతో పాటు సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు. తెలుగుదేశంపార్టీ జెండాలో నాగలి ఉంది, అజెండాలో రైతు సంక్షేమం ఉందని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసిందని, రైతు లేనిదే రాజ్యం లేదని రైతే రాజు అన్న నానుడిని ఆయన గుర్తు చేశారు.గత వైసిపి ప్రభుత్వంలో అధికార అహంకారంతో ఇష్టానుసారంగా చేయని తప్పుకు టిడిపి నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేసి రాక్షసానందం పొందారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ప్రతిపక్షం పై మండిపడ్డారు. తనపై తమ కార్యకర్తలపై తప్పు చేయకపోయినా అనవసరంగా 125 మందిపై తప్పుడు కేసులు పెట్టి కార్య కర్తల్ని భయ భ్రాంతులకు గురి చేశారని అన్నారు. అయినా న్యాయస్థానంలో మాకు న్యాయమే జరిగిందని ఆయన అన్నారు. నాసిరకం మద్యంతో రాష్ట్రంలో 30 వేల మంది ప్రాణాలు బలి తీసుకున్న జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర చరిత్రలో నరహంతకుడిగా మిగిలిపోతారని దుయ్య బట్టారు.నేడు మద్యం కేసులో ఒక్కొక్కరు తప్పు చేసిన వాళ్లు జైలుకు పోతుంటే స్వాతంత్ర సమరయోధుల్లా నీతులు మాట్లాడు తున్నారని, చీప్‌లిక్కర్ స్కాంకు సంబంధించిన ఆధారాలు అన్ని అధికారులదగ్గర ఉన్నాయని చట్టం తన పని తాను చేసుకునిపోతుందనిఆయనఅన్నారు. నూతనంగా ఎన్నికైన సహకార సంఘం అధ్యక్షులు, సభ్యులు మాట్లాడుతూ రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండివారిఅభివృద్ధికికృషిచేస్తామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు,పీలేరునియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఈ అవకాశం కల్పించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# సోమేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ మాస పూజలు



**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** శ్రీ భువనేశ్వరి శ్యామలాంబసమేతసోమేశ్వరస్వామి శివాలయంలో సోమవారం, స్వామివారికి పంచామృతాభిషేకం నాగు పడగలను స్వామివారికి అలంకరించి పూలతో ప్రత్యేక పూజారి కార్యక్రమాలు నిర్వహించారు.శ్రావణమాసం కావడంతో విశేషాలు పూజలు స్వామి అమ్మ వార్లకు నిర్వహించారు. ఆలయఅర్చకులు సురేంద్ర శర్మ, పవన్ శర్మలు, ప్రత్యేకపూజలుభక్తులు పాల్గొనేలా కంకర్యాలను ప్రజలకు తెలియజేస్తూ శ్రావణమాస పూజా విశేషాలనుభక్తులకుతెలియజేశారు. పూజ అనంతరం మహా మంగళహారతి తీర్థ ప్రసాదాల వినియోగాన్ని భక్తులకు అందజేశారు.

# అన్నమాచార్య విశ్వవిద్యాలయ అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు విశిష్ట గౌరవం

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాలయం, రాజంపేటకు చెందిన ఫిజిక్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీ జి. చిన్న వెంకట సుబ్బయ్య 2024-2025 విద్యా సంవత్సరంలో తొమ్మిది జర్నల్ పరిశోధనా పత్రాలను ఒకే విద్యా సంవత్సరంలో ప్రచురించినందుకు గుర్తింపుగా విఐటి-ఏపీ విశ్వవిద్యాలయం, అమరావతి వారు ఆయనకు సర్టిఫికెట్ ఆఫ్ అప్రిషియేషన్ మరియు ప్రోత్సాహకంగా రూ.10,000 నగదు బహుమతిని అందజేశారు. ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం 2025 ఆగస్టు 2న విఐటి-ఏపీ, అమరావతిలో నిర్వహించబడింది.ఈ పురస్కారాన్ని అందుకున్న సందర్భంలో అన్నమాచార్య విశ్వవిద్యాలయ ఉపకులపతి డా. ఈ. సాయిబాబా రెడ్డి, జి. చిన్న వెంకట సుబ్బయ్యని అభినందించారు. ఆయన కృషి విశ్వవిద్యాలయానికి గౌరవం తీసుకొచ్చిందని ప్రశంసించారు. పరిశోధనాభివృద్ధి విభాగ డీన్ డా. ఎన్. శివ రామి రెడ్డి ఈ సందర్భంగా హార్దిక అభినందనలు తెలియజేశారు. అలాగే, హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డా. ఎల్. ఒబులపతి కూడా ఈ అరుదైన ఘనత సాధనపై సుబ్బయ్యకి శుభాకాంక్షలు తెలిపారు.



# విద్యార్థులు ప్రణాళికతో చదివి లక్ష్యాలను అధిగమించాలి

**– ఆదిత్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగా రెడ్డి సూచనలు – మొదటి సంవత్సరం విద్యార్థులకు ఘనంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం**



మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ : పుంగనూరు రోడ్డులోని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల మదనపల్లెలో మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు ఓరియంటేషన్ ప్రోగ్రాంని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్య అనేది భవిష్యత్తుకు బలమైన పునాది అని మీరు కళాశాలలో అడుగుపెడుతున్న మొదటి రోజే మీ లక్ష్యాలను ఖరారు చేసుకోవాలని, విద్యార్థులు తమను తాము నిరంతరం మెరుగుపరచుకుంటూ దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని,ఆదిశగానడవాలని సూచించారు .అలాగే కాలేజీ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలనిసూచించారు.అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు మాట్లాడుతూ కళాశాలలో పాఠ్య పద్ధతులను మరియు ప్రయోగిక శిక్షణలో సమతుల్యత చాలా ముఖ్యమైనదని, విద్యార్థులు నైతిక విలువలతోపాటు సాంకేతిక నైపుణ్యాలను కూడాఅభివృద్ధిచేసుకోవాలని మా బోధనా సిబ్బంది అందరూ విద్యార్థుల ప్రగతికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని చెప్పారు.డాక్టర్ వి.వి.ఎన్ భాస్కర్‌డీన్ అకాడమిక్స్ మాట్లాడుతూ ఇంజనీరింగ్ అనేది కేవలం పుస్తకాలకే పరిమితం కానిదని ప్రాజెక్టులు, ఇంటర్న్‌షిప్‌లు పరిశోధనలో చురుగ్గా పాల్గొనడం ద్వారామీకుమంచిఅవకాశాలు లభిస్తాయని, అలాగే విద్యార్థులు శ్రమ సమయ పాలన అలవర్చుకోవాలని ప్రోత్సహించారు. డాక్టర్ టి.అమరనాథ్ రెడ్డి విభాగధిపతి హెచ్ అండ్ ఎస్ డిపార్ట్మెంట్ మాట్లాడుతూమొదటిసంవత్సరంఅనేది విద్యార్థుల కు బేసిక్‌ఫౌండేషన్ అని మేము మౌలిక,సైన్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ వంటి అంశాల్లో బలమైన పునాది కల్పిస్తామని,ప్రతి విద్యార్థి తన సామర్థ్యాన్ని గుర్తించుకొనిముందుకుసాగాలని,అలాగే మొద టిసంవత్సరంసబ్జెక్టులనువిద్యార్థులకువివరించా రు. సెక్రటరీఅండ్ కరస్పాండెంట్ రామ్మోహన్ రెడ్డి ,ప్రెసిడెంట్‌నాగమల్లారెడ్డినూతన విద్యా ర్థులకు శుభాకాంక్షలుతెలియజేసి కళాశాల న్యూస్ లెటరును ఆవిష్కరించారు.కార్యక్రమంలోవిభాగాధిపతిలు, అ ధ్యాపకులు,తల్లిదండ్రులువిద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ బూత్లను పరిశీలించిన కడప జిల్లా ఎస్పీ ఈ.జీ.అశోక్ కుమార్



**ఒంటిమిట్ట మేజర్‌న్యూస్ :** కడప జిల్లా ఎస్పీ.ఒంటిమిట్ట మండలంలో జరగ బోవు జడ్పిటిసి ఉప ఎన్నికకు సంబంధించి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి కట్టు దిట్టమైన భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు, సిబ్బందికి కడప జిల్లా ఎస్పీ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్పీ ఎన్.సుధాకర్, కడప టౌన్ డి.ఎస్పీ ఏ. వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ సిఐ ఆర్. పురుషోత్తం రాజు, ఒంటిమిట్ట సి.ఐ టి.బాబు, సిద్ధవటం ఎస్.ఐ యం. మహమ్మద్ రఫీ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## చిన్న పిల్లల వెట్టి చాకిరీని నివారించండి



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలో చిన్న పిల్లలసంరక్షణకార్యక్రమంపైఅవగాహనకార్యక్రమంనిర్వహించారు. సోమవారం సీపీఎస్ సిబ్బంది లక్ష్మీదేవి, సులోచన, మధు తదితరులు తల్లిదండ్రులు లేని, మత్తు పదార్థాలకు బానిసైనా పిల్లల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. వీధులు, దుకాణాలు, గుజరి సెంటర్లు, టీ హెూటళ్లు, వెల్డింగ్ సెంటర్ల లో జల్లెడ పట్టారు. చిన్న పిల్లల దగ్గర వెట్టి చాకిరీ పని చేయించు కుంటే కేసులు నమోదు చేయాల్సి వస్తుందని హెచ్చరించి కౌన్సిలింగ్ ను నిర్వహించారు.

## పూల భాస్కర్ నడింపల్లిలో విస్తృత ప్రచారం



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ అభ్యర్థిగా ఒంటిమిట్ట మండలం నడింపల్లి గ్రామంలో ప్రజలకు పాంప్లెట్స్ జెడ్పిటిసి సభ్యుడుగా నన్ను గెలిపించండి అని వాళ్లకు తెలియజేయగా గ్రామంలో అన్ని పార్టీల అధికారం లోకి వస్తున్నాయి, పోతున్నాయి గ్రామ సమస్య పరిష్కరించినటువంటి నాధుడే లేడు అని గ్రామ ప్రజలు వాళ్ళ యొక్క ఆవేదన తెలియజేశారు కోతుల బెడదతో ఇళ్లపై పడి చంటి పిల్లలపై పడి ముసలి వాళ్లపై పడి అవ్వ తాతలను రక్కుతుంటే కూడా సంబంధిత సెక్రటరీ గాని గ్రామ వీఆర్వో కానీ సమస్యలు కనపడకపోవడం చాలా దారుణం వెంటనే దీనిపై పరిష్కారం చూపాలని గ్రామ ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ నుంచి డిమాండ్ చేస్తున్నాం. రాజంపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జెడ్పిటిసి సభ్యుడుగా పోటీ చేస్తున్నటువంటి పూల భాస్కర్, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు కని శెట్టి నరేష్, మండల అధ్యక్షుడు మహాదేవయ్య, నారా శివ కుమార్ నాయుడు, ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు సింహాద్రి, విజయ కుమారి, మైనార్టీ నాయకుడు మౌల, జోసెఫ్ ఫ్ తదితరులు పాల్గొన్నారు.



# ఆనపగుట్ట స్టోర్ డీలరుగా ఎన్.నందినినే కొనసాగించాలి

**– ఎమ్మెల్యే షాజహాన్ బాషాకి రేషన్ కార్డుదారులు వినతి**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టణంలోని 1వార్డు పరిధి,అనపగుట్టలో గల 1081047 నెంబర్ స్టోర్ డీలర్ ఎన్.నందినికి యధావిధిగా కొనసాగించాలని సోమవారం ఎమ్మెల్యే షాజహాన్ బాషాకు రేషన్ కార్డుదారులు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన ఎనిమిదేళ్లుగా కార్డుదారులకు క్రమంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తూ అండగా నిలిచిన ఎన్.నందిని మార్పు చేస్తున్నారనే విషయంపైన వార్డు ప్రజలు తీవ్రంగా స్పందించారు.దీనిపై వందలాదిగా తరలివచ్చినియోజకవర్గం శాసనసభ్యులు షాజహాన్ బాషా ఇంటికి చేరుకున్నారు.స్టోర్ డీలరును ఎట్టి పరిస్థితిలోను మార్పు చేయడానికి తాము అంగీకరించమని ఎమ్మెల్యేకి స్పష్టం చేశారు.దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ డిటితో ఈ విషయంపైన మాట్లాడారు.స్టోరులో 1050 కార్డులువున్నాయినిఅందులోఅందరూ కార్డుదారుల అభిమానాన్ని చూరగొన్న డీలరును యదావిధిగా కొనసాగించాలని ఎమ్మెల్యే పౌర సరఫరా డిటిని ఆదేశించారు.అలాగే ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లాలని తెలిపారు.ఈ సందర్భంగా పలువురు స్టోర్ కార్డుదారులు మాట్లాడుతూ డీలర్ మార్పు ను ఎట్టి పరిస్థితిలోను అంగీకరించబోమని స్పష్టం చేశారు.నందినినే యదావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు.డీలర్ ఎన్.నందిని ప్రతి నెల సకాలంలో నిత్యావసర సరుకులు వంద శాతం పంపిణి చేయడంతోపాటు రాని వారికి కూడ గుర్తు చేసి అంద జేస్తారని తెలిపారు.ఇందుకు ఆగస్టు నెలలో మూడు రోజులకే 90 శాతం సరకుల పంపిణినే నిదర్శనమని తెలిపారు.డీలరుగా నందినినే కొనసాగిం చాలని ఎమ్మెల్యే డిటికి ఆదేశాలు ఇవ్వడంపైన ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.ఎనిమిదేళ్ల క్రితం వున్న డీలర్ కార్డుదారులకు నిత్యావసర సరకులను ఇవ్వడం అలసత్వంతోపాటు పక్కదారి పట్టించడం జరిగిందన్నారు.దీంతో అ డీలరును బాధ్యత నుండి తొలగించాలని గుర్తు చేశారు.అనంతరం డీలరును బాధ్యతలు చేపట్టిన నందిని బాధ్యతగా సక్రమంగా సరకులు పంపిణి చేయడంతోపాటు వందశాతం ఇస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు యర్రబల్లి వెంకట రమణా రెడ్డి,కంచర్ల మల్లికార్జున నాయుడు,డ్యాన్స్ రెడ్డెన్న,అశోక్ యాదవ్,సుబ్బారెడ్డి, రమణ,కృష్ణ,రవి యాదవ్ వార్డు ప్రజలు,కార్డుదారులు పాల్గొన్నారు.

## కేసులో ఉన్న వారు తప్పనిసరిగా కోర్టుకు హాజరు కావాలి : ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి

**నందలూరు మేజర్‌న్యూస్:** కేసులో ఉన్న వ్యక్తులు కోర్టుకు హాజరుకావాలని నందలూరు మండల ఎస్ఐ మల్లికార్జున రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పి.ఎస్. క్రైమ్ నెంబర్ 15/2022 కేసు లో ఎ4 ముద్దాయి అయిన చంద్ర రమేష్ (37) తండ్రి పేరు వీరయ్య కరకం బేడు, తిరుపతిట్యాంకు చెందిన వ్యక్తి రేషన్ స్టార్ బియ్యం కేసులో ముద్దాయిగా ఉండి కోర్టు వైదకు హాజరు కాన్నందునకోర్టువారు అతని పై నాన్ బెయిలబుల్ వారెంట్ ఇవ్వడం జరిగింది. అతనిని నందలూరు ఎస్ ఐ మల్లికార్జున రెడ్డి మరియు సిబ్బంది వెళ్లి పట్టుకొని సోమవారం నందలూరు కోర్టు నందు హాజరుపరచగాసదరుకోర్టువారుఅతనికి రిమాండు నిమిత్తంరాజంపేటసబ్‌జైల్‌కిపంపించడం జరిగింది. కనుక కేసు లో ఉన్న వారు కోర్టు వాయిదాలకుఖచ్చితంగాహాజరుకావాలి అని తెలియజేశారు.



## అత్యంత వైభవంగా శ్రీ నారమాను గంగమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం

**అమ్మవారిని దర్శించుకున్న కనుగొండ మద్దిరెడ్డి,పసుపులేటి చలపతి – భక్తులు,ప్రజలకు పెద్దఎత్తున అన్నప్రసాద వితరణ**



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లి రూరల్ మండలం,పొన్నీటిపాళ్యం పంచాయతీ, వనసమాకులపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ నారవమాను గంగమ్మ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం అత్యంత వైభవంగా జరిగింది.సోమవారం కనులు పండుగలా జరిగిన ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి తంబళ్లపల్లి మల్లయ్యకొండ మాజీ చైర్మన్ కనుగొండ మద్దిరెడ్డి,కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి ఆయన కుమారుడు పసుపులేటి శశికుమార్ హాజరై అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.గ్రామస్తుల, పలువురు దాతలు విరివిగా విరాళాలు అందజేయడంతో ఆలయాన్ని అద్భుతంగా నిర్మించారు. విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాన్ని పురస్కరించుకొని ఆలయాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరిం చారు.రెండు రోజులపాటు పనసమాకులపల్లి గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా కనుగొండ మద్దిరెడ్డి,పసుపులేటి చలపతిలు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం ఎంతో అద్భుతంగా ఉందని, ఇందుకు పనసమాకుల పల్లి గ్రామస్తులు ఎంతో శ్రమించారన్నారు.నారమాను గంగమ్మ కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని,ఆమె చల్లని ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలు ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి తన వంతు సహా యం, సహకారాలుఅందజేస్తామన్నారు.అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి కనుగొండ మద్దిరెడ్డి,పసుపులేటి చలపతిలు ఒక్కొక్కరు



రూ.లక్ష చొప్పున విరాళాలు అందజేశా ర న్నారు. వారి కుటుంబాలపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు. భక్తులకు ఆలయ నిర్వహకులు భారీస్థాయిలో అన్న దానం నిర్వహించి,తీర్థప్రసాదాలు అందించారు. ఉదయం విగ్రహప్రాణప్రతిష్ట,మహాపూర్ణహుతి, కుంబాభిషేకం, అమ్మవారికి పంచామృత అభిషేకం ,మహా మంగళహారతి,తీర్థప్రసాద వినియోగం తదితర కార్యక్రమాలుభక్తిశ్రద్ధలతోజరిగాయి.ఈ కార్యక్రమం లో మాజీ సైనికుడు శివారెడ్డి,బీవైఎస్ అధ్యక్షుడు పునీత్,గ్రామస్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సింగల్ విండో అధ్యక్షులుగా వెంకటరమణ నాయుడు

**కలకడ,మేజర్‌న్యూస్:** కలకడ సింగిల్ విండో ( వ్యవసాయ సహకార బ్యాంక్ )అధ్యక్షులుగా మదిపట్ల వెంకటరమణా నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. అంగరంగ వైభవంగా బ్యాండ్ మేళాల నడుమ, కోలాటాలతో ఊరేగింపుగా వచ్చి అంగరంగ వైభవంగా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషన్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో సీనియర్ గా ఉండి మండల అధ్యక్షులుగా అన్ని రకాలుగా పార్టీ బలోపేతానికి అన్ని రకాలుగా పార్టీకి సేవ చేసిన వెంకటరమణ నాయుడు కు గుర్తింపుని ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో రవి ప్రకాష్ నాయుడు మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా పార్టీ అంటిపెట్టుకొని పార్టీ బలోపేతాన్ని కృషిచేసిన వెంకటరమణ నాయుడుకు ఈ పదవితో మరింత బాధ్యతగా పార్టీకి పదవికి సేవ చేసి పార్టీ బలోపేతానికిమరింతకృషిచేయాలని కోరారు. ఈ సందర్భంగా వెంకటరమణ నాయుడు మాట్లాడుతూ తనకు సింగల్ విండో అధ్యక్షుడిగా ఇచ్చినందుకు అందుకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాపై మరింత బాధ్యత పడిందని రైతులకు అన్ని విధాల సహకరించి సహకార బ్యాంక్ అభివృద్ధికినా వంతు కృషి చేస్తానని తెలియజేశారు. సింగల్ విండో డైరెక్టర్లుగా



ఎం వెంకటరమణ ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మది పట్ల సూర్యప్రకాశ్ నాయుడు,మాజీ ఎంపీపీ భంగిమల్ల మధుసూదన్ రెడ్డి, టిడిపి మండలాధ్యక్షుడు ప్రభాకర్ నాయుడు, పివి స్వామి, మల్లికార్జున్ నాయుడు, బరకం శ్రీనివాసులు రెడ్డి, చిట్టి, త్యాగరాజు బిజెపి నాయకులు సాయి లోకేష్,, పోత్తూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలతో ముందుకు వెళ్దాం..




అఖిలభారత మాల సంఘాల జేఏసీ...

**ములకలచెరువు, మేజర్ న్యూస్ :** ములకలచెరువు మండల పరిధిలోని కదిరి రోడ్డు షాది మహల్ వద్ద సోమవారం అఖిలభారత మాల సంఘాల జేఏసీ నాయకులు కార్యనిర్వాహక సమావేశం మండల అధ్యక్షులు కే రాము కార్యదర్శి కే రమేష్ బాబు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో రాయలసీమ కన్వీనర్ గుర్రం నారాయణ, జిల్లా అధ్యక్షులు నక్క వెంకటరమణ, మదనపల్లి డివిజన్ ప్రెసిడెంట్ ఎం నారాయణ,సెక్రెటరీ కే నరసింహులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కుల వివక్షతో జరుగుతున్న అన్యాయాలు మరియు దాడులను అరికట్టడానికి మాల కులం యొక్క ఐక్యతను చాటాలని, అగ్రకులాల నుండి వచ్చే ఒత్తిడి లను దాడులను తిప్పి కొట్టాలంటే మాలల ఐక్యత ఎంతో అవసరమని కొనియాడారు.బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ముఖ్య అతిథిగా వచ్చిన అగ్రహారం కాలేశా మాట్లాడుతూ మాలల యొక్క ఐక్యతను పెంచుకోవడానికి నా యొక్క సహాయ సహకారాలు అందిస్తానని,కులవివక్షచూపకుండా రాజకీయాలకు అతీతంగా మాలల సమావేశ కార్యక్రమాలు జరగాలని సూచించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కులాలకు కల్పించిన హక్కును సద్వినియోగం చేసుకోవాలని, అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్క భారతీయుడు ముందుకు తీసుకెళ్లాలని కొనియాడారు.అనంతరం అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జై భీమ్ అనే నినాదాలతో కార్యక్రమాన్ని ముగించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, డివిజన్ నాయకులు, మండల నాయకులు, మాల కులం సభ్యులు పాల్గొన్నారు.

# యండపల్లె గ్రామ ప్రజలతో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి, బాల సుబ్రమణ్యం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాయచోటి మండలం యండపల్లె గ్రామం బుడ్డా వాండ్లపల్లెలో మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు స్థానిక నాయకులతో కలసి వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి మాజీ చైర్మన్ సుగవాసి బాల సుబ్రమణ్యం లు పర్యటించారు. ప్రజలు,వైఎస్ఆర్ సిపి కార్యకర్తలు, నాయకులతో గడికోటశ్రీకాంత్ రెడ్డి, సుగవాసి బాల సుబ్రమణ్యం లు మమేకమయ్యారు.ప్రజల కష్ట నష్టాలను అడిగి తెలుసుకున్నారు.వివాహ శుభాకాంక్షలు తెలిపిన శ్రీకాంత్ రెడ్డి, బాల సుబ్రమణ్యం లు : యండపల్లె గ్రామం బుడ్డావాండ్లపల్లెకు చెందిన బుడ్డా రామిరెడ్డి కుమార్తె అపర్ణ, మహేష్ ల వివాహ రిసెప్షన్‌కు శ్రీకాంత్ రెడ్డి, బాలసుబ్రమణ్యం, మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, పల్లపు రమేష్ లు హాజరైవివాహశుభాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కసిరెడ్డి వెంకట నరసింహా రెడ్డి, వైఎస్ఆర్ సిపి ఐటి వింగ్ ధర్మారెడ్డి, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, నాయ కులుశ్రీనివాసులు రెడ్డి, అమరనాథ రెడ్డి, రాజగోపాల్ రెడ్డి, నిమ్మన పల్లె శ్రీనివాసులు రెడ్డి, మారం.రామాంజులు రెడ్డి, యర్ర బయన్న, నల్ల బయన్న పాల్గొన్నారు.





# పీలేరు ప్రభుత్వ వైద్యశాలలో పారిశుద్ధ్య కార్మికుల చేత వైద్యం

– రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వైద్యులు – విచారణ చర్యలు తీసుకోవాలని ఎన్ఎస్‌యూఐ డిమాండ్

**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా, పీలేరు ప్రభుత్వ వైద్యశాలలో గత శనివారం ఉదయం పారిశుధ్య కార్మికురాలు వైద్యం చేయడాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నట్టు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ తెలిపారు. ఈ విషయంపై పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ చంద్రశేఖర్‌ని వివరణ కోరగా విచారణ జరిపి సంబంధిత వైద్య సిబ్బందిపై చర్యలకు సిఫారసు చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ గతంలో అనేకసార్లు ఎన్.ఎస్.యూ.ఐ తరపున పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి నందు జరుగుతున్న ఘటనలను వైద్య శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అదేవిధంగా వారు స్పందించని పక్షంలో హాస్పిటల్ ఆవరణంలో



ధర్నా చేసిన సంఘటనలు కూడా గుర్తు చేశారు. ఇన్ని జరిగినా హాస్పిటల్స్ సిబ్బంది లో ఎటువంటి మార్పు రాకపోవడం దురదృష్టకర మని అన్నారు. గత శనివారం పారిశుధ్య కార్మికు రాలు రోగికి సెలైన్ ఎక్కించడం లేదా తీయడం రోగి ప్రాణాలతో చలగాటం ఆడటమేనని అన్నారు. పీలేరు ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేసే ప్రతి ఒక్క వైద్యులకు పీలేరు పట్టణంలో వారికంటూ ప్రైవేట్ హాస్పిటల్లు ఉన్నాయనితెలియజేశారు.ఏదైనా ఎమర్జె న్సీ కేసు వచ్చిన ఆ యొక్క వైద్యులకి సిబ్బంది సమాచారం అందిస్తే అప్పటికప్పుడు హాస్పిటల్ కి వచ్చి వైద్యం చేస్తారే గాని అందుబాటులో ఉండరని ఒక ప్రధాన ఆరోపణ అయితే పీలేరు ప్రభుత్వ వైద్యశాలల్లో పనిచేస్తున్నటువంటి డాక్టర్లపై ఉంది. దీనిపై తగు విచారణ జరిపి అటువంటి డాక్టర్లు మరియు సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి అని అన్నారు. ఈ విషయాలన్నిటిపై జిల్లా వైద్యాధికారి తక్షణం స్పందించి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని విన్నవించుకున్నారు.

# వెలుగు సంస్థలో ఘనంగా కత్తి సుశాంత్ పుట్టినరోజు వేడుకలు

– చిన్నారులు,వృద్ధులకు అన్నవితరణ కార్యక్రమం



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని అమ్మచెరువు నందు గల వెలుగు ప్రత్యేక పాఠశాలలో సోమవారం అనపగుట్టలో నివాసముంటున్న ఎస్.పద్మావతమ్మ మరియు సుంకర కృష్ణ (టిటిడి),సుంకర కళావతమ్మల మనువడు కత్తి భరత్,దీపికల కుమారుడు కత్తి సుశాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి చిన్నారి సుశాంత్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వెలుగు పాఠశాల వార్డెన్ స్వీటీ మాట్లాడుతూ సుశాంత్ జన్మదిన వేడుకలు వెలుగు ప్రత్యేక పాఠశాలలో జరుపుకోవడం అభినందనీయమన్నారు.పదిమంది చల్లగా ఉండాలనే ఆలోచన కలిగిన సుశాంత్ కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.అనంతరం సుశాంత్ తల్లిదండ్రులు భరత్,దీపికలు మాట్లాడుతూ మనతోపాటు సమాజంలో పదిమంది బాగుండాలని ఆలోచనతో ముందుకు సాగుతున్నామని,తమ కుమారుడి జన్మదిన వేడుకలు నిరాడంబరంగా జరుపుకొని వెలుగు ప్రత్యేక పాఠశాలలో చిన్నారులు, వృద్ధులకు అన్న వితరణ గావించడం ఆనందంగా ఉందన్నారు.మనం సంపాదించిన దానిలో ఎంతో కొంత సమాజ సేవలకు వినియోగిస్తే ఆ తృప్తే వేరుగా ఉంటుందన్నారు.వెలుగు పాఠశాలలో సౌకర్యాలు అద్భుతంగా ఉన్నాయని ఎంతోమంది దివ్యాంగులైన చిన్నారులు,నిరాదరణకు గురైన వృద్ధుల ఆలనాపాలన చూస్తున్న వెలుగు సెక్రటరీ ఎం.ఉదయ మోహన్ రెడ్డి,కన్వీనర్ భాగ్యలక్ష్మిల సేవలు అమోఘమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో యర్రబల్లి వెంకటరమణారెడ్డి, రంజిత్, మంజుల,కత్తి శ్రీరాములు,కత్తి రామదాసు,రెడ్డి శేఖర్ మరియు వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.



# మాజీ జర్నలిస్ట్ కుటుంబానికి ఆర్థిక సాయం



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** మాజీ జర్నలిస్ట్ సుబాష్ చంద్ర బోస్ కుటుంబానికి రాయచోటి మీడియా ప్రతినిధులు ఆర్థిక సాయం చేశారు. సోమవారం ఆయన ఇంటి వద్దకు వెళ్లి ఆయన భార్య వెంకట సుబ్బమ్మకు రూ.13 వేలు అందించారు. సుబాష్ చంద్ర బోస్ గతంలో ఆంధ్ర భూమి, సూర్య రిరోర్టర్ గా పని చేసి తరువాత ప్రైవేట్ అగ్రికల్చర్ సేల్స్ మేనేజర్ గా పని చేసేవాడు. విధి నిర్వహణలో భాగంగా మే నెల 16వ తేది కేశాపురం వద్ద కారు ఢీకొన్న సంఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. నడుములు, కాళ్లు పూర్తిగా విరిగిపోవడంతో రాయచోటి, తిరుపతి ఆస్పత్రులలో చికిత్స చేసినా ప్రయోజన లేదు. దీంతో వేలూరుకు వెళ్లి ఆపరేషన్ చేయించారు. ఇప్పటికే రూ.15 లక్షలు ఖర్చు చేశారు. అయినా ఇప్పటికీ నయం కాలేదు. మంచానికే పనిమితం అయ్యాడు. ఈ పరిస్థితిలో ఆ కుటుంబం పూర్తిగా చిన్నాభిన్నం కావడంతో ఆర్థికంగా చితికిపోయింది. ఈ విషయం తెలుసుకున్న సహచర జర్నలిస్టులు ఆయనకు ఈ ఆర్థిక సాయం అందించారు. ఆయనను కలసిన వారిలో ప్రజాశక్తి రాయచోటి బసయ్య, ఆంధ్రజ్యోతి పివి. నాగయ్య, సాక్షి రాజ మోహన్,సూర్యరషీద్,జర్నలిస్టులుతాతయ్య,ఆదినారాయణ, వెంకట్రామరాజు, రెడ్డయ్య, బాలకృష్ణారెడ్డి, రెడ్డి, రమేష్ బాబు, బీటెక్ శివ, పాల్గొన్నారు.

# విలువల విద్య పుస్తకాల పంపిణీ



**నందలూరు,మేజర్‌న్యూస్ :** మండలంలోని నాగిరెడ్డిపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగనపల్లి వెంకటరమణ సోమవారం విద్యార్థులకు విలువల విద్య పుస్తకాలను పంపిణీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించే విధంగా, సంస్కారవంతమైన విషయాలతో పాటు శతక సాహిత్యంలోని కొన్ని పద్యాలను ప్రముఖ ఆధ్యాత్మికవేత్త చాగంటి కోటేశ్వరరావు సూచనలతో విలువల విద్య పుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.వినయము, నిజాయితీ, కుటుంబ సంబంధాలు విద్యార్థులకు తెలియజేయడంతో పాటు సమాజ హితానికి పాటుపడాలనే విషయం విద్యార్థి దశలోనే వారిలో ఆలోచన రేకెత్తించడం ఈ పుస్తకాల ద్వారా సాధ్యపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు గ్లోరీ కిరణ్ ఉజాల, శిల్పి ఆనందచారి, బోగా వెంకటసుబ్బయ్య, విజయ కుమారి, మస్తాన్, జీ.వి. ప్రసాదరావు, ఆర్ వి రమణమ్మ , జ్యోతి ప్రియ, గొంటుముక్కుల వెంకటరమణ , గీత, గౌరీ, గాయత్రీ దేవి, డాక్టర్ శర్వాణి తదితరులు పాల్గొన్నారు.

# రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం అనే కార్యక్ర మాన్ని రేపు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్, గురు ప్రసాద్ తెలిపారు. సోమవారం నాడు జిల్లా కార్యవర్గ సమావేశం రాయచోటిలోని సంఘం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్ర కార్యవర్గం మరియు అధ్యక్షుల వారి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రేపటి నుంచి రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం అన్న కార్యక్రమాన్ని నిర్వహించనున్న మన్నారు. ప్రభుత్వం ఉద్యోగులకు దాదాపుగా 35000 వేల కోట్ల రూపాయలు బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. వివిధ డిపార్ట్మెంట్ ఉద్యోగుల సమస్యల అవగాహన పై వరుసగా మూడు నెలల పాటు రండి టీ త్రాగుతూ మాట్లాడుకుందాం అన్న కార్యక్రమం ద్వారా ఉద్యోగులకు అవగాహన కల్పించనున్నారు. ఈనాటి కార్యక్రమంలో సాయి , సుజిత్,రెడ్డి నాయక్ వెంకటేశ్వర్లు, బాలాజీ, ప్రవీణ్ కరిముల్లా, శంకర్, ఇస్మాయిల్ ,రాజా, జయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ సచివాలయం తీరు మారదా...!

▪ ప్రజలకు తిప్పలు తప్పవా? ▪ సచివాలయంకు సమయపాలన లేదా? ▪ సిబ్బంది ఇష్టారాజ్యం ▪ పట్టించుకొని అధికారులు



**చిట్వేలి, మేజర్ న్యూస్ :** ఆ సచివాలయం తీరు మారేలా కనిపించడం లేదు. వారు తలుపులు తెరిచినప్పుడే ప్రజలు వెళ్ళాలి. ఆ సచివాలయ ఉద్యోగుల పనితీరు చూస్తుంటే ప్రభుత్వ అధికారులుగా కాకుండా వారి సొంత జాగీరులా వ్యవహరిస్తూ ఉండడంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల కోసం పనిచేయాల్సిన సిబ్బంది వారు కోసం ప్రజలు పడిగాపులు పడేలా పరిస్థితి దాపురించింది. ఇది ఎక్కడ అనుకుంటున్నారా అన్నమయ్య జిల్లా, చిట్వేలి మండలం లోని మార్గోపల్లి గ్రామ సచివాలయ పరిస్థితి. సోమవారం రోజు అయినా పట్టుమని పది గంటలకు కూడా సిబ్బంది రాకపోతే సిబ్బంది కోసం ప్రజలు వేచి చూడవలసిన పరిస్థితి. ప్రతిరోజు ఈ తంతు జరుగుతూనే ఉన్న పై స్థాయి అధికారులు ఏమి పట్టనట్లు ఉన్నారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఈ సచివాలయం పరిస్థితి ఇంతే,,**
**గ్రామస్తులుగా మేము ఇబ్బంది పడుతున్నాం...**
**చంద్రశేఖర్ రెడ్డి శివశక్తి అధ్యక్షులు**

ఇక్కడ పరిస్థితులు ఇలాగే ఉన్నాయని ఈ సచివాలయం వైపు చూడడం కానీ, పట్టించుకునే నాధుడుకానీ లేకుండా పోయారని అదే గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 10 గంటలవుతున్న ఏమి పట్టనట్లు నిమ్మకు నీరత్తినట్లువ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రజలు సచివాలయం వద్దకు వచ్చి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొని ఉందని, ఇష్టా రాజ్యంగా ఈ సచివాలయంలో అధికారుల వ్యవహారం సాగుతున్న ఎవరూ పట్టనట్లు ఉన్నారని ఆయన అన్నారు. ఇకనైనా ఉన్నత స్థాయి అధికారులు చొరవచూపి సచివాలయ సిబ్బంది పనితీరును సక్రమమైన మార్గంలో విధులు నిర్వహించేలా ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడాలని ఆయన కోరారు.



# సీఎం చంద్రబాబు సంక్షేమ పాలనలో దేశానికే దిక్సూచి

– కొత్తగా మంజూరైన వితంతు పెన్షన్లు పంపిణీ



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** సీఎం చంద్రబాబు నాయుడి సంక్షేమ పాలన దేశానికే దిక్సూచిగా నిలిచిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా, టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జే.వెంకటేష్ పేర్కొన్నారు.సోమవారం నిమ్మనపల్లి ఎంపీడీవో కార్యాలయం నందు నూతనంగా మంజూరైన వితంతు పెన్షన్లను అధికారులు,స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇచ్చిన హామీలను సకాలంలో అమలు చేసి ప్రజలకు కూటమి ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందన్నారు.అనంతరం ఆర్.జె.వెంకటేష్ మాట్లాడుతూ ఓవైపు రాష్ట్ర అభివృద్ధి,మరోవైపు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన సాగుతోంద న్నారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ సక్సెస్ కావడంతో ప్రజల జీవితాల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు.ఏడాది పాలనలో ప్రజలకు సుపరిపాలన అందించామన్నా రు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు,తల్లికి వందనం,అన్నదాత సుఖీభవ,ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నా క్యాంటీన్లు వంటి పథకాలు దేశ చరిత్రలో సరికొత్త అధ్యాయమన్నారు.వైకాపా పాలనలో ప్రజా రాజధాని అమరావతి, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తిగా మందగించిపోయాయన్నారు.మళ్లీ వాటి పనులు పునఃప్రారంభమై శరవేగంగా జరుగుతున్నాయన్నారు. దీంతో ప్రపంచ మేటి పారిశ్రామిక దిగ్గజాల దృష్టి ఏపీపై పడిందన్నారు.లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు వారి సుముఖంగా ఉన్నారని తెలిపారు.ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు చొరవతో అనేక నూతన పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చాయన్నారు.ఇక ఎమ్మెల్యే షాజహాన్ బాషా నేతృత్వంలో మదనపల్లి నియోజకవర్గం ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు. ముఖ్యంగా నిమ్మనపల్లి మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని, మండలంలో మౌలిక సదుపాయాల కల్పనకు కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నారని కొనియాడారు.ఆయన సారాధ్యంలో మున్ముందు నియోజకవర్గం గణనీయమైన అభివృద్ధి సాధిస్తుందని ఆర్.జె ధీమా వ్యక్తం చేశారు.నూతనంగా వితంతువులు పెన్షన్లు మం జూరు వారికి కొండంత భరోసా లభించిందన్నారు.శరవేగంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజలకు మంచి జరుగుతుంటే వైకాపా నాయకులు ఓర్వలేకపోతు న్నారన్నారు.ఇప్పటికైనా వారివిధానాలనుమార్చుకోవాలని హితోపదేశం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి రెడ్డెప్ప రెడ్డి,సుజాత, మునిరత్న సుధాకర్ రావు, శ్రీపతి,ఓబుల్ రెడ్డి,మాజీ సర్పంచులు రమణ,రఫీ, రాజానాయుడు మధు పాల్గొన్నారు.

# యువత స్వయంకృషితో ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవాలి

రెటీనా పెయింట్స్ ప్రారంభ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** యువత స్వయంకృషితో ఉపాధి అవకాశాలను పెంపొందించు కోవాలని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. రాయచోటి పట్టణం మదనపల్లె రోడ్డులోగాలివీడు మండలం నూలివీడు సర్పంచ్ పెద్దు ఉమాపతి రెడ్డి కుమారుడు ఉమా శంకర్ రెడ్డి చే నూతనంగా ఏర్పాటైన రెటీనా పెయింట్స్ లిమిటెడ్ ప్రారంభ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైఎస్ఆర్ సిపి గాలివీడు మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆవుల నాగభూషన్ రెడ్డిల తో కలసి శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన రాయచోటిలో నూతనంగా వ్యాపారకేంద్రాలు ,హెూటల్స్, పలు షాపింగ్ మాల్స్ అభివృద్ధి చెందుతుండడం హర్షణీయ మన్నారు. వినియోగ దారులకు నాణ్యమైన సేవలు అందించి మన్ననలును పొందాలని నూతనంగా పెయింట్స్ షాప్ ను ఏర్పాటు చేసిన ఉమా శంకర్ రెడ్డి కి శ్రీకాంత్ రెడ్డి సూచిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజర్ రెహమాన్, పట్టణ వైఎస్ఆర్ సిపి కన్వీనర్ నవాజ్, గాలివీడు మండలం లోని సర్పంచులు కేశవ రెడ్డి, రామాంజులు రెడ్డి, వెంకటాద్రి, ఎంపిటిసి లు చిన్నరెడ్డి , అమానుల్లా, మాజీ ఎంపిటిసి దాసరి చిన్నరెడ్డి, నాయకులు గుమ్మా అమరనాధ రెడ్డి, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జి బాబు, భానుమూర్తి రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి,ఓబులేసు ,వాటర్ షెడ్ చైర్మన్‌లు రమణా రెడ్డి, పెద్దరెడ్డన్న, ఆంజనేయులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జనసేన అభ్యర్థి రాటాల రామయ్య నామినేషన్ ఉపసంహరణ

- రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి ఆదేశాలతో నామినేషన్ వెనక్కి

- పోత్తు ధర్మం పాటించిన రాటాల రామయ్య



**ఒంటిమిట్ట, మేజర్ న్యూస్ :** ఒంటిమిట్ట మండలం ఉప ఎన్నిక జడ్పీటీసీ జనసేన అభ్యర్థిగా రాటాల రామయ్య నామినేషన్ వేయగా, జనసేన పార్టీ అదేసాల మేరకు కూటమి ప్రభుత్వం టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీల పొత్తు ధర్మంతో కలిసి పోటీ చేస్తుండడంతో రాజంపేట పార్లమెంట్ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో రాటాల రామయ్య నామినేషన్ పత్రాన్ని వెనక్కి తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా చమర్తి జగన్మోహన్ రాజు మాట్లాడుతూ కూటమి అభ్యర్థిగా టిడిపి అభ్యర్థి పోటీ చేస్తున్నారని, ఒత్తు ధర్మాన్ని పాటించి రాటాల రామయ్య నామినేషన్ ఉపసంహరించుకోవడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. టిడిపి అభ్యర్థి గెలుపు కోసం కూటమి తరపున అన్ని పార్టీలు కలిసికట్టుగా పనిచేసి ప్రభుత్వానికి కానుకగా ఇవ్వాలని, అందరం కలిసి పని చేస్తే గెలుపు సులువు అవుతుందని ఆయన తెలియజేశారు. నామినేషన్ ఉపసంహరించుకున్న ప్రతి ఒక్కరూ తమ సంపూర్ణ మద్దతు టిడిపి అభ్యర్థికి అందించాలని ఆయన కోరారు.

# వైభవంగా వీరభద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట



**తంబళ్లపల్లె మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె మండలం కన్నెమడుగు పంచాయతీ చిన్న మాచిరెడ్డిగారిపల్లెలో నూతనంగా నిర్మించిన వీరభద్ర స్వామి ఆలయంలో మూడు రోజులుగా విగ్రహా ప్రతిష్ట, కుంభాభిషేక మహెూత్సవాలను కన్నెమడుగు దాయాదులు, గ్రామస్తులు వైభవంగా నిర్వహిస్తు న్నారు. మహెూత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ విగ్నేశ్వర పూజ, పుణ్యహవచనం,యాజమాన సంకల్పం, పంచ గవ్యం, యాగశాల పూజ,రెండవ కాల హెూమం,గణపతి, మూర్తి హెూమం,కళా హెూమం,స్పర్శా పూజలు చేసి ప్రాణ ప్రతిష్టాపన చేసారు. అనంతరం యాజమాన శస్త్ర, వస్త్ర సమర్పణ, విశేష ద్రవ్యాహుతి, మహా పూర్ణాహుతి, గోపూజ, మహా మంగళ హారతి,యత్రాధనం పూజలు చేసి మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారాకనాథ రెడ్డి,పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్ర రెడ్డి విగ్రహా ప్రతిష్టాపన, కుంభాభిషేక పూజల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అలాగే పక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు పూజా కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలుస్వీకరించారు.కార్యక్రమంలోపెద్దఎత్తునఅన్నదానం నిర్వహించారు.

# విద్యార్థినీ విద్యార్థులు పాఠ్యాంశాలపైనే కాకుండా క్రీడలపైన కూడా దృష్టి పెట్టాలి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి

**రాయచోటి,రూరల్ మేజర్‌న్యూస్:** బాక్సింగ్ విభాగంలో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో బంగారు పథకాలు సాధించిన నందలూరు గ్రామ విఆర్ఓ జగదీష్ ను సోమవారం మధ్యాహ్నం రాయచోటి కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్లో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాక్సింగ్ విభాగంలో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలు పొందిన ఎం.జగదీష్ క్రీడలలో ఎంతోమందికి ఆదర్శప్రాయమన్నారు. అన్నమయ్య జిల్లా యువత జగదీష్ ను ఆదర్శంగా తీసుకొని అన్ని రకాల క్రీడలలో జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయికి ఎదిగేలా కృషి చేయాలన్నారు. వీఆర్వో జగదీష్ జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలలో పథకాలు పొందేలా శిక్షణ ఇచ్చిన ఆయన కోచ్ ఆనంద్ ను కూడా ఈ సందర్భంగా సన్మానించి, మరింత మంది క్రీడాకారులను ఈ స్థాయికి ఎదిగేలా కృషి చేయాలని సూచించారు.



# అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి ఆదేశాల మేరకు అన్నమయ్య జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం చురుకైన చర్యలు చేపట్టారు. ఆ దిశగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజుల భాస్కర్ ఆధ్వర్యంలో, అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీకి చెందిన ప్రముఖులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు కోటపాటి సుబ్బమ్మ తో పాటు ఆ పార్టీ నాయకులు అరుణ కుమారి, నరసింహ, శివరాం, మౌనిక, శ్రావణి, హారిక, సుందరం, వీరేందర్, శేఖర్ మరియు పలువురు మహిళా కార్యకర్తలు కాంగ్రెస్ కండువా కప్పుకుని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా గాజుల భాస్కర్ మాట్లాడుతూ, పార్టీలోకినూతన నేతల చేరిక ద్వారా కాంగ్రెస్ బలోపేతం కావడంతోపాటు, రాబోయే ఎన్నికల్లో విజయపథంలో ముందుకు సాగుతోంది అని అభిప్రాయ పడ్డారు. కొటపాటి సుబ్బమ్మ మాట్లాడుతూ వైఎస్ షర్మిల రెడ్డి నాయకత్వం కింద రాష్ట్రానికి అవసర మైన మార్పు సాధ్యమవుతుంది అంటూ ఆమె అభిమతాన్ని తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా ఈ చేరికలు కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహాన్ని కలిగిం చాయి. ఈ చేరిక కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మన్సూర్ అలీ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు దర్బార్ భాష, జిల్లా కాంగ్రెస్ చీఫ్ సెక్రటరీ అమీర్, సుండుపల్లి మండల అధ్యక్షుడు సల్మాన్, చిన్న మండెం మండల అధ్యక్షుడు షబ్బీర్, అమీర్ భాష, రఫీ, గిరిబాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో పెద్దిరెడ్డి కుటుంబానికి అత్యంత ప్రజాదరణ

### వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున వెల్లడి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రాష్ట్ర రాజకీయాల్లో పెద్దిరెడ్డి కుటుంబానికి అత్యంత ప్రజాదరణ ఉందని వైఎస్ఆర్సిపి ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున పేర్కొన్నారు. తంబళ్లపల్లి నియోజకవర్గం,కన్నెమడుగు గ్రామంలో నూతనంగా నిర్మించిన వీరభద్ర స్వామి ఆలయ పూర్ణ కుంభాభిషేకంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డి హాజరయ్యారు. వీరికి వైయస్సార్సీపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున ఘనస్వాగతం పలికారు. పూల బొకే అందజేసి,శాలువతో సన్మానించారు. పెద్దిరెడ్డి,ద్వారకనాథ్ రెడ్డిలతో కలిసి వీరభద్ర స్వామి ఆలయంలో జరిగిన పూజా కార్యక్రమ ంలో పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వీరికి స్వామివారిని దర్శనం కల్పించి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆవుల మల్లికార్జున ప్రత్యేకంగామాజీమంత్రిపెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్ రెడ్డిలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పలు రాజకీయ విషయాలపైన చర్చించారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా గిరిజన, ఎరుకల, యానాది,బంజారా కులస్తులతో సమా వేశమై వైఎస్ ఆర్సిపి వైపు ఆకర్షింపు చేసేలా పలు కార్యక్రమాలు నిర్వహించాలనిసూచించారు. వైయస్ఆర్సీపీ బలోపేతంకోసంకృషిచేస్తున్నమల్లికార్జుననుఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డిప్రత్యేకంగాఅభినందించారు. ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డితో తాను రాజకీయంగా చర్చించడం సంతోషాన్నిచ్చిందని మల్లికార్జున పేర్కొన్నారు

## రాష్ట్ర అధ్యక్షుని పర్యటన విజయవంతం చేయండి



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలంలోని ఈనెల 10వ తేదీన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ అన్నమయ్య జిల్లా పర్యటన హాజరవుతారని, కావున పర్యటన విజయవంతం చేయాలని బిజెపి నాయకులు కోరారు, చుండుపల్లె మండల బిజెపి మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ ఆద్వర్యంలో సమావేశం నిర్వహించారు, ఈ కార్యక్రమం లో రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన రాష్ట్ర బిజెపి అధ్యక్షులు మాధవ్ , అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా రాయచోటికి వస్తున్నారు. ఈ సందర్భంగా చుండుపల్లె మండలం నుండి పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని ఈ సందర్భంగా తెలిపారు, త్వరలోనే జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ కూడా అన్ని మండాలాల పర్యటనలో భాగంగా చుండుపల్లె మండలంకు కూడా రావడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లోచుండుపల్లె మండల మాజీ మండల అధ్యక్షుడు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి శివశంకర, జిల్లా నాయకుడు వెంకట్రామరాజు, సీనియర్ నాయకులు గోపాలరాజు, సుబ్బరామరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఫిట్టరుపై రాళ్లు,కత్తులతో దాడి



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** మదనపల్లె మున్సి పాలిటీలో ఫిట్టర్‌గా పనిచేస్తున్న సుధాకర్ (52)పై ప్రత్యర్థులు రాళ్లు, కత్తులతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన సోమ వారం పట్టణంలో జరిగింది. బాధితుని కథనం మేరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కొన్నేళ్లుగా ఫిట్టర్ గా పనిచేస్తున్న సుధాకర్ విధి నిర్వహణలో భాగంగా మధుసూదన సినిమా థియేటర్ వద్ద ఉన్నాడు. రోడ్డుపై నిలబడి ఫోన్ లో మాట్లాడు కుంటున్నాడు. ఈ సమయంలోగాంధీపురంకు చెందినరాజా, ప్రదీప్,రవిమరికొంత మంది ఒక్కసారిగా సుధాకర్ పై విచక్షణ రహితంగా దాడి చేసి,రాళ్లతో కొట్టి కత్తితో పొడిచి హత్యాయత్నానికి పాల్పడ్డారు. గమనించిన స్థానికులు రక్తపు మడుగులో ఉన్న బాధితున్ని వెంటనే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు ఆస్పత్రిలోచేర్చిచికిత్సఅందిస్తున్నారు. తన భార్యతో ఎందుకు మాట్లాడుతు న్నావని ప్రశ్నించినందుకు రాజా ఈ ఘాతుకానికి పాల్పడినట్లు బాధితుడు సుధాకర్ వాపోయాడు. ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంపీ మిథున్ రెడ్డికి అక్రమ కేసుల నుండి విముక్తి లభించాలి

– మంజునాథ స్వామి ఆలయంలో 101 టెంకాయలు కొట్టి ప్రత్యేక పూజలు – హాజరైన వైసిపీ ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి



**మదనపల్లి టౌన్,మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రతిపక్షాన్ని ఉనికి లేకుండా చేయడం కోసమే కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని మదనపల్లి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ నిస్సార్ అహమ్మద్,మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పా రెడ్డిలు ఆరోపించారు. సోమవారం స్థానిక సిటియం రోడ్డు మంజునాథ స్వామి ఆలయంలో కార్తీక మాసంలో సోమవారం 101 టెంకాయలు కొట్టి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అక్రమ మద్యం కేసులో అరెస్ట్ అయిన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డికి వెంటనే బెయిల్ మంజూరై విడుదల కావడానికి స్వామి అనుగ్రహం కలగాలని వేడుకున్నారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా కూటమి ప్రభుత్వం పార్టీ నాయకులను, కార్యకర్తలను ఇబ్బంది పెడుతోందని ఇందుకు మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పాలనను, ప్రజా సంక్షేమాన్ని విస్మరించి,ప్రతిపక్షంపై ప్రతీకార రాజకీయాలకు పాల్బడుతూ అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టడం సమంజసం కాదన్నారు. ఓవైపు సూపర్ సిక్స్ హామీల అమల్లో విఫలం చెంది సుపరిపాలనలో తొలిఅడుగు పేరుతో ప్రజల వద్దకు వెళ్లడం సమంజసమేనా అని నిలదీశారు. హామీలు అమలు చేయక పోవడం పై ప్రజలు అధికార పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు. చంద్రబాబు ప్రభుత్వం తమ వైఖరి మార్చుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ వి.మనుజా రెడ్డి,వి.ఎస్.రెడ్డి,హర్షవర్ధన్‌రెడ్డి, బీరంగి రేవతి,శారదా రెడ్డి,కొత్తపల్లి మహేష్,మల్లికార్జున రెడ్డి,ఈశ్వర్‌నాయక్,నాగమణితోపాటు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివాహ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు



**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లిలో కల్యాణమండపం నందు రాయచోటి పట్టణం మాసాపేట వాస్తవ్యులు యడం ప్రతాప్ గారి కుమారుడు సత్యదీప్ – తేజశ్రీ (సుంకర సుధాకర్ బాబు గారి కుమార్తె) ల వివాహ నిక్షితార్త వేడుకలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్ బాబు హాజరై ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు అన్నమయ్య డీసీసీ అధ్యక్షుడు గాజుల భాస్కర్,అడ్వకేట్ తలారి సుబ్రహ్మణ్యం ,కాంచన రెడ్డయ్య,కుంచ నాగయ్య,రమణ, వెంకటేశ్వర్లునాయుడు,శ్రీను,జనార్దన్‌నాయుడు,మచ్చ వెంకటనారాయణ

## సంప్రదాయబద్ధంగా విగ్రహ ప్రతిష్ట



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల పరిధిలోని అక్కంపల్లి కస్తూరిబా స్కూల్ ఎదురుగా ఉన్న జగనన్న కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో బోయకొండమ్మ పోతురాజు సింహ బలిపీఠం ప్రతిష్ట మహోత్సవం, కార్యక్రమంలో భాగంగా ఉదయం వాస్తు పూజ గర్త పూజ యంత్ర పూజ శుభ ముహూర్తాన యంత్రస్థాపన మూర్తి స్థాపన అనంతరం సూర్యచంద్రా లక్ష్మీ దుర్గా సరస్వతి కళాన్యాసము ప్రాణ ప్రతిష్ట దుష్టి స్థాపన కుష్మాడంబలి దర్పణ దృష్టి గో దృష్టి దేవాలయ ప్రవేశం అమ్మవారి పూజ మహా హారతి కార్యక్రమాలు వీరబ్రహ్మేంద్ర స్వామి శైవాగము వేద పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర ఆచార్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులచే సాంప్రదాయబద్ధంగా అభిషేక పూజలు హెూమ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు చెప్పిడి మహేష్ నాయుడు, రమేష్ నాయుడు,ఆర్థిక సహాయంతో అన్న సందర్భంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం ముడుంపాడు గ్రామం ఆరోగ్య పురం ఎన్‌జేఆర్ కాలనీలో వెలసి ఉన్న శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి గాను, ముడుంపాడు గ్రామం పరి బండబిడికిలోనివాసంఉన్నకీర్తిశేషులు శ్రీమతి మంగమ్మ, సుబ్బ రాయుడునాయక్ కుమారుడు అంజన శేఖర్ నాయక్, బెంగళూరు లో ఉద్యోగ రీత్యాపనిచేస్తున్నశేఖర్‌నాయక్,దేవాలయఅభివృద్ధిగాను, 10116 రూపాయలుచందాగా అందజేసినట్లుఆలయఅర్చకులుఅమృనాయక్ తెలి పారు, ఆలయఅర్చకులువారికిఅర్చనలుచేయించితీర్థప్రసాదాలు అందజేశారు.

# విందులో పాల్గొన్న నల్లారి

**పీలేరు మేజర్ న్యూస్ :** బెంగుళూరు ఇందిరానగర్ క్లబ్ లో ఆదివారం మదనపల్లికి చెందిన మిట్స్ కాలేజ్ అధినేత నాదేళ్ల విజయభాస్కర్ చౌదరి మనవరాలు నామకరణం కార్యక్రమానికి తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గం శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి , మదనపల్లి శాసనసభ్యుడు షాజహాన్ పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి – అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్

**రాయచోటి ప్రతినిధి,మేజర్ న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి అధికారులను ఆదేశించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో సోమవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం– పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా అందిన ప్రజల సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో బాధ్యతగా పరిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం కూడా ఫిర్యాదుల పరిష్కారం పై నేరుగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి సమస్యను మరియు ప్రజల నుంచి వచ్చే ఫీడ్ బ్యాక్ ను ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని, కాబట్టి అధికారులందరూ ప్రాధాన్యతగా ఫిర్యాదులను నూరు శాతం పరిష్కరించాలన్నారు. ఇప్పటికే



పెండింగ్లో ఉన్న బియాండ్ ఎస్ఎల్ఏ దరఖాస్తులపై వెంటనే చర్యలు తీసుకుని పరిష్కరించాల న్నారు. సమస్యను పట్టుకొని పరిష్కారం కోసం ఎంతో ప్రయాసతో ప్రజలు అధికారుల వద్దకు వస్తారని, వారి సమస్యను సావధానంగా వినాలన్నారు. సమస్య ఏమిటి, దానిని ఎలా పరిష్కరించాలన్న విషయాలపై అధికారులకు అవగాహన ఉండాలని, చిత్తశుద్ధితో ప్రజల సమస్యలను నాణ్యతగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.

అర్జీదారులకు స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించిన జిల్లా కలెక్టర్ : ఎన్నో వ్యయ ప్రయాసలతో, సుదూర ప్రాంతాల నుంచి జిల్లా కేంద్రం రాయచోటికి వచ్చిన అర్జీదారులకు జిల్లా కలెక్టర్ స్నాక్స్, వాటర్ బాటిల్, టీ సౌకర్యాలను కల్పించారు. అర్జీ దారులు ఈ సౌకర్యాలను వినియోగించుకొని ఆనందం వ్యక్తం చేశారు.

ప్రజల నుండి అందిన కొన్ని విజ్ఞప్తులు : వీరబల్లి మండలానికి చెందిన ఆంజనేయులు తనకు తనకు 65 సంవత్సరాలని ఎటువంటి స్థిర చరాస్తులు లేవని తనకు వృద్ధాప్య పింఛను ఇప్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. రైల్వే కోడూరు మండలానికి చెందిన కళ్యాణి తమ హౌస్ హెూల్డ్ మ్యాపింగ్లో పక్క ఇంటివారిని కూడా చేర్చారని వారిని తొలగించవలసిందిగా జిల్లా కలెక్టర్ కు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, డిఆర్ఓ మధుసూదన రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా విజయభారతి మ్యూజిక్ అకాడమీ ప్రారంభం

– ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే షాజహాన్ బాషా – ఘనస్వాగతం పలికిన డాక్టర్ ఎన్.సేతు

**మదనపల్లె,మేజర్న్యూస్ :** విద్యాభ్యాసంలో సంగీతం ఒక భాగం కావాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పేర్కొన్నారు.సోమవారం సొసైటీ కాలనీలోని విజయభారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు ఏర్పాటు చేసిన మ్యూజిక్ అకాడమీని ఎమ్మెల్యే ప్రారంభించారు.ముందుగా ఎమ్మెల్యేకు పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.సేతు,ప్రిన్సిపాల్ నిశ్చిత సేతు,ఉపాధ్యాయులు,విద్యార్థులు ఘనస్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయభారతి పాఠశాలలో క్రమశిక్షణ విలువలతో కూడిన విద్యను అందిస్తున్నారు.పాఠశాలలో చదివిన విద్యార్థులు ఉన్నత స్థితిలో ఉండడమే ఇందుకు ఉదాహరణ అన్నారు.



విద్యార్థులకు చిన్నతనం నుండే విద్యతో పాటు ఆటలు, పాటలు,క్రీడలు అవసరమన్నారు. సంగీతానికి ముఖ్యం వాయిద్యాలు అవరమని,అలాంటి మ్యూజిక్ అకాడమీని జిల్లా వ్యాప్తంగా మొదటి సారిగా విజయభారతి పాఠశాల డాక్టర్ ఎన్.సేతు ఏర్పాటు చేయడం గర్వంగా ఉందన్నారు.సంగీతం వల్ల ఒత్తిడిని అధిగమించి ,రిలాక్స్ అవుతామన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండే సంగీతంలో తర్ఫీదు ఇవ్వాలన్న ఉన్నత ఆశయంతో మ్యూజిక్ అకాడమీని ఏర్పాటు చేయడం స్ఫూర్తిదాయక మన్నారు.డాక్టర్ ఎన్.సేతు విద్యార్థి దశలో సంగీతంలో నిష్ణాతుడు కావడంకారణంగానే ఇంత మంచి అకాడమీని స్థాపించారన్నారు.అనంతరంపాఠశాలలోపని చేస్తున్న మనోహరకు సిఎం సహాయ నిధి నుంచి రూ.5 లక్షలచెక్కును ఎమ్మెల్యే అందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చల్లపల్లి నరసింహారెడ్డి,బండిఆనంద్,డాక్టర్అజ్మతుల్లాఖాన్,టిడిపి నాయకులుజేసీబిమధు,వేణు,నవీన్చౌదరి,రంగస్వామి నాయుడు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం అందించండి

పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

**రాయచోటి ప్రతినిధి, మేజర్న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారవేదికకు వచ్చే అర్జీలను నిర్ణీత గడువులోపు సత్వరం పరిష్కరించాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుపోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ప్రజల నుంచి ఎస్పీ అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ముఖాముఖిగా అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలకు సంబంధించిన ఫిర్యాదులపై సత్వరం స్పందించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి రాలేని వారు జిల్లాలోని పోలీసు స్టేషన్లు, సర్కిల్, సబ్ డివిజన్ కార్యాలయాలలో అర్జీలు సమర్పించవచ్చన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల సమస్యలు తెలుసుకుని సత్వరం న్యాయం చేస్తామన్నారు. నడవలేని స్థితిలో ఎస్పీ కార్యాలయానికి వృద్ధురాలు, ఆమె దగ్గరకే వెళ్ళి సమస్యను తెలుసుకున్న ఎస్పీ సమస్యను పరిష్కరించాలని ఆదేశం.లక్కిరెడ్డిపల్లి మండలం, అనంతపురం వడ్డెపల్లి గ్రామం నుండి బత్తల సుబ్బమ్మ అనే వృద్ధురాలు తన సమస్యను



చెప్పుకునేందుకు ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. ఎస్పీ ఆమె వద్దకే వెళ్లి సమస్య విన్నారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ చట్ట పరిధిలో వృద్ధురాలి సమస్యను పరిష్కరించాలని లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ ని ఆదేశించారు.

# ఒంటిమిట్ట మండలం చింతరాజు పల్లిలో హెూరెత్తిన వైసీపీ ఎన్నికల ప్రచారం

ఒంటిమిట్టలో వైఎస్ఆర్సిపి ఉప జడ్పిటిసి ఎన్నికల ప్రచారం



**ఒంటిమిట్ట, మేజర్న్యూస్:** చింతరాజుపల్లి లో జంగాల శివ ఆధ్వర్యంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించిన జడ్పిటిసి అభ్యర్థి ఇరగం రెడ్డి సుబ్బారెడ్డి .సుబ్బారెడ్డి కి సంఘీభావం తెలిపి, ప్రచారంలో పాల్గొన్న ఎంపీ మేడా రఘునాథరెడ్డి, ఎమ్మెల్యే ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధా,ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి,కడప మేయర్ సురేష్ బాబు,మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాష, మాజీ ఎమ్మెల్యే రఘురాం రెడ్డి పాల్గొన్న వైయస్సార్సిపి రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర మహిళా కార్యదర్శి ఏకుల రాజేశ్వరి రెడ్డి, వైసిపి మండలాధ్యక్షుడు శివారెడ్డి, వైసీపీ సీనియర్





నాయకుడు. మేకపాటి నందకిషోర్ రెడ్డి. గంగపేరూరు సర్పంచ్ కూండ్ల ఓబుల్ రెడ్డి. గంగిరెడ్డి. నడిపయ్య. ఎర్రయ్య. చైతన్య. జై చంద్ర వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



**కలికిరి మేజర్న్యూస్ :** కలికిరి పాలిటెక్నిక్ కళాశాల లో ప్రధాన చార్యుల ఆధ్వర్యంలో సోమవారం శక్తి టీమ్ మెంబెర్స్, విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శక్తి యాప్ వినియోగం పివో ఎస్సి ఓ యాక్ట్, బాల్యవివాహాలు,మత్తు పదార్థాల వల్ల అనర్థాల గురించి, ర్యాగింగ్ సైబర్ క్రైమ్ గురించి వివరించారు. కలికిరి ఎస్సై రహీం, నేరాల పట్ల విద్యార్థులు అప్రహత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కలికిరి ప్రధాన చార్యులు డాక్టర్ వి ఎస్ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు దురలవాట్లకు పాల్పడకుండా కళాశాలలో ప్రశాంత వాతావరణంలో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు రహీం, ఎస్సై బి దశరథ,హెడ్ కానిస్టేబుల్ మరియు ఇ కల్పన, శక్తి టీమ్ మెంబర్లు పాల్గొన్నారు.

# సిపిఐ మండల,నియోజకవర్గం నూతన కమిటీల ఎన్నిక



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తంబళ్లపల్లె నియోజకవర్గపు 6వ మహాసభ ఆది,సోమవారాల్లో బి.కొత్తకోట పట్టణం నందు విజయవంతంగా జరిగింది.సోమవారం జరిగిన ప్రతినిధుల సభలో నియోజకవర్గానికి మరియు బి.కొత్తకోట మండల కమిటీలకు నూతన కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అలాగే నియోజకవర్గంలో నెలకొన్న ఉన్న ప్రజాసమస్యలపై పలు తీర్మానాలను ఆమోదించారు.ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా జిల్లా కార్యదర్శి పి.ఎల్ నరసింహులు,జిల్లా కార్యవర్గ సభ్యులు మరియు నియోజకవర్గ నిర్మాణ బాధ్యులు టి.కృష్ణప్పలు హాజరయ్యారు. తంబళ్లపల్లి నియోజకవర్గపు కార్యదర్శిగా ఐదవసారి ఎస్.మనోహర్ రెడ్డిని,కార్యవర్గ సభ్యులుగా కే.అంజనప్ప,ఎస్.బషీర్ ఖాన్,జి.రఘునాథ్, ఎం.అష్రఫ్అలీ, ఎస్.నిజాముద్దీన్,ఎస్.సలీంభాష,పి.నారాయణస్వామి,ఎస్.తంబయ్యశెట్టి,అమరావతి, ఎం.హరికుమార్, మల్లికార్జున, శంకర, జవహర్ బాబు, తదితరులను కమిటీ సభ్యులుగా హెచ్.షమీవుల్లా, ఎం.గంగులప్ప,టి.మంజునాథ్,రామచంద్ర వేమనారాయణ, డి.బాబు, కుమార్, రెడ్డప్ప, చౌడప్ప, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అలాగే బి.కొత్తకోట మండల కార్యదర్శిగా జి.రఘునాథ్,సహాయ కార్యదర్శిగాఎస్.జవహర్బాబులనుబి.కొత్తకోటపట్టణ కమిటీ కార్యదర్శిగా ఎం.అష్రఫ్అల్లీ,సహాయ కార్యదర్శిగా పి.మంజునాథ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఇందులోభాగంగాభవిష్యత్తుకార్యాచరణపై పలు నిర్ణయాలనుతీసుకున్నారు.కేంద్ర,రాష్ట్రప్రభుత్వ వ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటం చేయాలని,ప్రజల పక్షాన నిలబడాలని తీర్మానించారు.

# వైఎస్సార్సీపీ బి.కొత్తకోట పట్టణ నూతన కమిటీ ఏర్పాటు

**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** తంబళ్లపల్లి ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డిఆదేశాలమేరకుబి.కొత్తకోటవైసిపిపట్టణ అధ్యక్షుడు సి.ఆర్.చిన్నకృష్ణ ఆధ్వర్యంలో పట్టణ వైఎస్సార్సీపీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఇందులో పట్టణ ఉపాధ్యక్షుడిగా సోము,బి.సురేష్,ప్రధాన కార్యదర్శిగా ఎన్.నవీన్, మోహన,తుమ్మగింజల జనార్ధన్,ఆదాం, కార్యదర్శులుగా సి.గౌతంరెడ్డి డి.చలపతి బి.నవీన్,జయ చంద్ర,ఎస్. కలీం, ఎగ్జిక్యూటర్ మెంబర్ లుగా సద్దాం,శ్రీరాములు,టిప్పు సుల్తాన్,రియాజ్, ముజీర్ షేక్,తరుణ్,బావా జాన్,ఎర్రగడ్డ సాబు ఎంపిక చేసినట్లు పట్టణ అధ్యక్షుడు సి.ఆర్.చిన్నికృష్ణ తెలిపారు.పట్టణంలో వైఎస్ఆర్సిపి బలోపేతానికి నూతన కమిటీ పనిచేయాలని సూచించారు.కూటమి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని,తద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఇప్పటినుండే ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి 2029లో జగనన్న మరోసారి ముఖ్యమంత్రిని చేసుకుందామని ఆయన పిలుపునిచ్చారు.

# మిషనరీ ఆస్తులపై రియల్ ఎస్టేట్ర్ల కన్ను : సర్వేను అడ్డుకున్న క్రైస్తవ బృందం

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** స్థానిక రైల్వేకోడూరు పట్టణంలోని మిషనరీ ఆస్తుల వ్యవహారంలో కొంతమంది ఇల్లీగల్ డాక్యుమెంట్స్ తో సోమవారం అక్రమంగా సర్వే చేసేందుకు వచ్చిన రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులను రైల్వే కోడూరు ఎస్ఏఎల్సి చర్చి సంఘ నాయకులు పాలెంభాను,ప్రకాష్ ,ప్రభాకర్ , వేదుక రాజరత్నం వారికుమారులుజోసెఫ్,సంతోష్కూని చంద్రయ్యలు బహిరంగంగా సర్వేను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎన్నో సంవత్సరాలుగా సెంట్రల్ చర్చి వారితో ఇల్లీగల్ రిజిస్ట్రేషన్ చేసి అక్రమంగా మిషనరీ బంగ్లాను ఒక సంవత్సరం క్రితం అర్ధరాత్రిలో ధ్వంసం చేసిన



విషయం విదితమే. ఈ నేపథ్యంలో రియల్ ఎస్టేట్ వ్యాపారి తన అనుచరులతో పోలీసులను అంట పెట్టుకొని మిషనరీ బంగ్లా వద్ద సర్వేను చేస్తున్న విషయం తెలుసుకున్న చర్చి సంఘస్తులు హుటాహుటిన ఆ స్థలాన్ని చేరుకుని ఈ ఆస్తులు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసిన వ్యక్తులను తీసుకొని వచ్చి తమకు అప్పజెప్పిస్తే సక్రమంగా ఉంటుందని వారు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. పూర్తిగా సర్వేను చేయకుండా అడ్డుకొని న్యాయపరంగా మేము కూడా కోర్టుకు వెళ్తామని సంఘస్తులు వచ్చిన సిఐ ఎస్ఐలకు విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా తమదిన్యాయమైనకోరికలని ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్నామని, ఏదో కొన్నాము ప్లాట్లు వేసాము అనికొన్ని కల్లబొల్లి మాటలు చెప్పి సర్వేకు రావడం సరైనపద్ధతికాదని దీనిపై ప్రస్తుత చర్చి సంఘస్తులు కూడా కోర్టుకు వెళ్లను న్నట్లు వారు పోలీసులకు తెలియజేశారు.దీనిపై ఏవైనా అక్రమంగా ప్రవర్తిస్తే చావడానికి కూడా సిద్ధంగా ఉన్నామని పాలక మండల సభ్యులు తగేసి పోలీసులకు చెప్పారు.

# మాజీ ఎమ్మెల్యే జి.శంకర్ పీఏకి పితృవియోగం

– సంతాపం తెలిపిన టిడిపి నాయకులు,కార్యకర్తలు



**పెద్దమండ్యం,మేజర్న్యూస్ :** తంబళ్లపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే శంకర్ యాదవ్ రాజకీయ వ్యక్తిగత సహాయకులు నాగార్జున తండ్రి సోమవారం గుండె పోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన అంత్యక్రియలు నేడు అనగా (మంగళవారం) ఉదయం 11 గంటలకు పెద్దమండ్యం పంచాయతీ ,వడ్డిపల్లిలోని వారి స్వగృహం నందు నిర్వహించనున్నారు.కాగా నాగార్జున తండ్రి మృతి పట్ల మాజీ శాసనసభ్యులు జి.శంకర్,పలువురు టిడిపి నాయకులు తన ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు.చరవాణిలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.

# ప్రజలపై బారాలు మోపడానికే స్మార్ట్ మీటర్లు వ్యవహారం

సిపిఐ ( ఎంఎల్) జిల్లా కార్యదర్శి మావులూరు విశ్వనాథ్

**రాయచోటి రూరల్, మేజర్ న్యూస్ :** ప్రజలపై భారాలు మోపడానికే స్మార్ట్ మీటర్లను తెస్తున్నారని సిపిఐ( ఎంఎల్ )లిబరేషన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ అన్నారు స్థానిక సిపిఐ (ఎంఎల్ )లిబరేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ సహజ వనరులను దేశ ప్రజల రాజ్యాంగ బద్ధహక్కులను చట్టాలను ఆదాని అంబానీ లాంటి కార్పొరేటర్లకు తాకట్టు పెట్టారని అందులో భాగంగానే గిరిజనులపై దళితులపై మహిళలపై రైతులపై కార్మిక వర్గంపై దాడులను తీవ్రతరం చేశారని ఆయన అన్నారు. మోడీ ప్రభుత్వం విధా నాలను తూచా తప్పకుండా రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. విద్యుత్ సంస్థలను ఆదాని కంపెనీకి దార దత్తం చేస్తూ ఆదానికి చెందిన స్మార్ట్ మీటర్లను ఆమర్చి ప్రజలపై ప్రత్యక్ష దోపిడీకి పాల్పడుతుందని ఆయన విమర్శించారు. కచ్చితంగా ఆదాని స్మార్ట్ మీటర్లను ప్రజలంతా వ్యతిరేకించి పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. గత ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లను ఆనాటి ప్రతిపక్ష నాయకులు నారా లోకేష్ ప్రజల తరఫున స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించడం జరిగిందన్నారు. అంతే కాకుండా స్మార్ట్ మీటర్లు బిగిస్తే మీటర్లను పగల గొట్టండి అని రాష్ట్ర ప్రజలకు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. అయితే అధికారం చేపట్టిన తర్వాత ఇప్పుడు అదే స్మార్ట్ మీటర్లను స్వాగతిస్తూ ప్రజలపై భారాల మోపడానికి సిద్ధంగా ఉండడం దారుణం అన్నారు. ప్రజలందరూ కూడా స్మార్ట్




మీటర్ల పై చాలా జాగ్రత్తగా ఉండి స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించాలని ఆయన కోరారు. అయినప్పటికీ కూడా బలవంతంతో అధికారులు ప్రజల ఇండ్ల వద్దకు వచ్చి మాట మీటర్లు బిగిస్తే పగలగొట్టాలని ఆయనకోరారు.ఈకార్యక్ర మంలో సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అన్నమయ్య జిల్లా కమిటీ సభ్యులు పి రమణపార్టీ సభ్యులు రాంమోహన్ రెడ్డి పాల్గొన్నారు